THE ANDHRA PATRIKA - MADRAS

4 పేజీలు వెల 1 అణా.

ఆసియాకు కావల్సింది బుల్డోజర్లుగాని టాంకులుగాదు: అమెరికావిధానంపై బౌల్స్ విమర్శ
—8 వ పేజీ

ఆంధ్రపత్రిక

పంచవర్షప్రణాళిక మొదటిమూడేండ్లలో సాధించిన విశేషాలు: ప్లానింగు కమిషన్ సమీక్ష
—2 వ పేజీ

Regd. No. M. 1118 సంపుటం 40. సంచిక 288 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO బుధవారము 20-1-1954

బందరు రేవు అభివృద్ధిపట్ల ఆంధ్రప్రభుత్వశ్రద్ధ

పౌరసన్మానసభలో గవర్నర్ చందులాల్ త్రివేది వివరణ

కాలువపూడికతీసేందుకు డ్రెడ్జర్ ఏర్పాటుకు ఆలోచన

బందరు, జనవరి 18. "మీ రేవుకు చాలా అసౌకర్యాలు వున్నాయి. పరుకులు ఎక్కించడం దింపడం, - మొదలైన పనులు చేయడానికి నిర్మించిన ప్రదేశంనుంచి సముద్రంలో కలపే కాలువ తరుచు మేటవేసుకుపోతుంది. ప్రతిసారీ యీ మేట తీసివేయడానికి కొంతమొత్తం కేటాయించబడింది. ఒక చిన్న డ్రెడ్జరునుకొని యిక్కడి శాశ్వతంగా వుంచే ఆలోచన జరుగుతోంది" అని గవర్నరు శ్రీ త్రివేదీ నేడు పురపాలకసంఘంవారి సన్మానానికి సమాధానంగా అన్నారు.

గవర్నరు శ్రీ త్రివేదీ విజయవాడనుంచి కారులో యీ పురదయం యిటకుపుచ్చారు. వారివెంట అంగరక్షకులు కెప్టెన్ భగవాన్‌దాసు, కలెక్టరు పి. వైద్యనాథన్, డి. యస్. పి. శ్రీ యస్ రామయ్యపిళ్లైగార్లువున్నారు.

పురమందిరంవద్ద మున్సిపల్ ఛైయిర్మన్ శ్రీ కె. వరసింహారావుగారు గవర్నరుగారికి స్వాగతమిచ్చి కమిషనరు బదీర్ ఆహమ్మదు, కౌన్సిలర్లు మర్యాదయం చేశారు. జిల్లాజడ్జి శ్రీ త్రివిక్రమరావుగారు పరిచయం చేయబడినారు. పాయుధ రిజర్వుడ్ పోలీసు విద్యార్థుల జరిపారు. పిదప ఛైయిర్మన్ గారు స్వాగతపత్రం సమర్పించారు.

పురపాలకసంఘం విజ్ఞాపన

ప్రభుత్వంచే నియమింపబడిన పోలీసు ఫైరింగ్సు విచారణ సంఘం సిఫార్సులను, రత్నసభాపతి నేదురిలియారు కమిటీ సిఫార్సులను అమలులో పెట్టే స్థానిక సంస్థలను రాష్ట్రంలో నిజమైన అంతర్రాష్ట్రగా చెయ్యాలని కోరుతూ గవర్నరు శ్రీ త్రివేదికి పట్టణ పురపాలకసంఘంవారు నేడు ఒక సమ్మానపత్రం సమర్పించారు. అందులో యింకా యిలా పేర్కొన్నారు.

"రాష్ట్రావతరణంతో రాజధాని పనుల్యతిరేకతారణమైనది. అది ఎంతిత్వరగా పరిష్కారమైతే ప్రజలకు అంతమంచిది. మచిలీపట్నంలోని పూర్వం నుంచీ వ్యాపారానికి ప్రసిద్ధిచెందిందికనుక యీ రేవును అభివృద్ధిచేసి మాతృక రేవుగా పునర్నిర్మించాలి. చేతి మున్నుకుపరిశ్రమలు యీ ప్రాంతంలో పునరుద్ధరించాలి.

"మచిలీపట్నం ప్రస్తుతం సుమారు 80 వేల జనాభా కలిగివున్నది. ఆస్తిపన్ను 100 కి 28 వంతులైనా పురపాలక సంఘంవారు ఆర్థికంగా యిబ్బందుల పెడుతోంటున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అవలంబించే ఋణములు, శాతిపుగ్రాంట్లు విధానం బదులు శాస్త్రీయపద్ధతిపై గ్రాంట్లు యివ్వాలి దానికిముందు ప్రతిమున్సిపాలిటీ అవసరాలు తెలుసుకోవాలి. జనాభా నిరుద్యోగుల సంఖ్యా వివరాలు వైశాల్యం దృష్టిలో ఉంచుకోవాలి.

"స్థానిక పరిపాలన తగిన ఆర్థిక పోషణు లేక కుంటుపడుతుండిన మన్నలవిధానంలో గమనించవలసింది పనులు చేయడానికి గల శక్తి గురించే కాదు, చెల్లించే శక్తి కూడ చూడాలి. లేకపోతే రాబడి ఆధారాలే దెబ్బతిన గలవు. కనుక ఆదరణలో స్థానిక పరిపాలన కూడ, కార్యాలయం నిర్వహించినట్లు ప్రభుత్వంలో అంతర్భాగం కావాలి.

పట్టణానికి నీటి సరఫరా, డ్రైయినేజి స్కీముల గురించి రాష్ట్ర ప్రభుత్వంవారు పెనింగు కమిషను, కేంద్ర ప్రభుత్వాలతో సంప్రతించి పంచవర్ష ప్రణాళికలో చేర్పించాలి. లేకపోతే దేశంలో పట్టణాలలో నివసించే 1/6 వంతు జనాభా సుస్థిర బదులే పేపట్లు కాగలదు.

"ప్రజారోగ్యం, ప్రసూతి, విద్య, పౌరకార్యాలు జాతీయ సమస్యలనీ స్థానిక సమస్యలు కావనీ కేంద్రానికి విన్నవించాలి.

"ప్రభుత్వంచే నియమింపబడిన పోలీసు ఫైరింగు విచారణ కమిటీ, సిఫార్సులు, రత్నసభాపతి ముదలియారు కమిటీ సిఫార్సులు అమలు పరచి స్థానిక సంస్థలను రాష్ట్రంలోని నిజమైన అంతర్భాగాలుగా చేయాలి

మచిలీపట్నం చల్లని ప్రదేశం

(3 వ పేజీ చూడుడు)

జగ్గయ్యపేటవద్ద టీటానియం గనులు

విజయవాడ, జనవరి 18. ప్రపంచ దేశాలన్నీ కావాలి వరి కోదనకు జరుపుతున్న టీటానియం లోహం జగ్గయ్యపేటదగ్గర యినవలోహం కలిసి దొరుకుతున్నదని తెలుస్తున్నది. మామూలుగా ఇతర లోహంతో కలిసి యినుము లభించుట పాధారణంగా వున్నప్పటికీ, టీటానియంమాత్రం చాల అరుదుగా వుంటుందని, అందులోను ఈ లోహం చెప్పుకోదగినంత కాతము లభించగలదని తెలుస్తున్నది.

ఈ ప్రాంతంలో కిరోసినుగూడ వున్నట్లు యిటీవల జరిపిన విషయం పాఠకులకు విదితమే

(స్వ. వి.)

సమితి సియుమాపళి సవరణ కృషికి డలెస్ హర్షం

వీటో అధికారం ప్రధాన లోపమని అమెరికా -విదేశాంగకార్యదర్శి ఉద్ఘాటన

వాషింగ్టన్, జనవరి 18: విశ్వరాజ్యసమితి పరిగా పనిచేయటానికి గల ప్రధానాటంకం భద్రతామండలి వీటో అధికారమేనని, ముఖ్యంగా రష్యా ఈఅధికారాన్ని తరచుగా ఉపయోగించటంవల్ల సమితి తన బాధ్యతలను నిర్వహించలేకపోతున్నదనీ అమెరికా విదేశాంగ మంత్రి డలెస్ నేడిక్కడ సెనేట్ విదేశీయవ్యవహారాల కమిటీలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

వీటోయిజమ్ వీటో ప్రయోగంవల్ల ఆస్ట్రియా, కాంబోడియా, సింహళం, ఫిన్లండ్, ఐర్, ఇటలీ, జపాన్, లోర్దాన్, దక్షిణ కొరియా, లావోస్, లిబియా, నేపాల్ పోర్చుగల్, వీట్నాంలకు సమితిలో ప్రవేశం లేకపోయిందని ఆయన అన్నారు. సెనా ప్రవేశానికి తమ ప్రాతికూల్యతను సమర్థించుకుంటూ సమితి ప్రాథమిక సూత్రాలను కూడా పాటించని దేశాలకు సమితి సభ్యత్వం లభించరాదని అన్నారు.

సమితి ప్రణాళిక సవరణ ప్రయత్నాలకు ఆయన మద్దతు పల్లడిస్తూ, ఐసెన్‌హోవర్ ప్రతిపాదించిన అణుశక్తి బ్యాంకును అందులో ఏర్పాటు చేయాలనీ, భద్రతామండలిలో వీటో అధికారాలను పరిమితం చేయాలనీ సూచించారు. ముఖ్యంగా కొత్తసభ్యులను చేర్చే సందర్భంలోనూ, తగాదాల పరిష్కార సందర్భంలోనూ వీటో అధికారం చెల్లకుండా చేయాలని ఆయన అన్నారు.

పలక విధానంపట్ల సమితి వైఖరి మీద తన్నున్న విమర్శలోకొంత సహేతుకత మేనని డలెస్ అంగీకరిస్తూ, మొత్తం మీద సమితి ఇప్పటివరకూ సాధించిన అంశాలను ఈ కింది విధంగా పేర్కొన్నారు (1) ఇజ్రేల్-అరబ్ యుద్ధ విరమణ (2) పర్షియానుంచి సోవియట్ సేనల ఉపసంహరణ (3) గ్రీసుకు సహాయం (4) కొరియా రిపబ్లిక్ (దక్షిణకొరియా) స్థాపన (5) ఇండోనీషియా రిపబ్లిక్ స్థాపన (6) లిబియా రాజ్య నిర్మాణం (7) కొరియాలో పాయుధ దురాక్రమణ ప్రతిఘటన.

రాజప్రముఖ్ ప్రసంగానికి కృతజ్ఞత

బెంగుళూరు, జనవరి 18. మైసూరు శాసనసభలో రాజప్రముఖ్ గావించిన ఉపన్యాసానికి కృతజ్ఞతను తెలియజేసే తీర్మానాన్ని సభవారు ఇవాళ ఆమోదించారు ప్రతిపక్షంవారు తెచ్చిన సవరణను సభవారు తోసివేశారు



సింహళప్రధాని సర్ జాన్ కొటేలవల (ఎడమ) ఇటీవల భారతప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకొని సంభాషణలు జరిపినప్పటి చిత్రం. ఆయనతోపాటు ఆదేశపు ఆర్థికమంత్రి సర్ ఆలివర్ గూనతిలెకేగూడ ఆ సంభాషణలలో పాల్గొన్నారు.

సింహళభారతీయుల పౌరస్వత్వంపై ఒడంబడిక

ఢిల్లీలో ప్రధానమంత్రుల సంప్రతింపుల సాఫల్యం

న్యూఢిల్లీ, జనవరి 18. సింహళంలోని భారతీయ సంతతివారి పౌరస్వత్వాల విషయమై భారత సింహళ ప్రధానులు నేడు ఒక ఒడంబడికకు వచ్చారు

మూడు రోజుల సంప్రతింపుల ఫలితంగా కుదిరిన ఈ ఒడంబడికను ఉభయ ప్రభుత్వాలూ ఆమోదింపవలసివుంది.

ఈ ఒడంబడిక విషయపరించి, సింహళ ప్రభుత్వం భారత పౌరసత్వానికి (పౌరస్వత్వ) దరఖాస్తు చేయటంద్వారా రిజిస్టరు చేయబడటానికి వచ్చిన 8 లక్షల మంది తాలూకు 2,87,000 దరఖాస్తులను 3 ఏండ్లలో పైచిలుకు చేయవలసి వుంటుంది. ఇంతవరకూ 20 వేల మంది మాత్రమే ఈ చట్టంకింద పౌరులుగా రిజిస్టరు చేయబడినారు. ఈ చట్టంకింద రిజిస్టరు అయిన వారిని వచ్చేండ్లపాటు వేరే జాబితాలో వుంచుతారు. అయితే ఇటువంటివారు 250 కి తక్కువగావున్న ప్రాంతాలలో వారి పేర్లను వేరేయ జాబితాలో చేర్చవచ్చు వేరే జాబితాలో చేర్చబడిన వారికి కూడా ఇతరులతో సమాన హక్కులు వుంటాయి పార్లమెంటులో వీరిప్రతినిధులుఎంతమంది వుండాలో భారత ప్రధానితో సంప్రతించి నిర్ణయిస్తారు.

సింహళ పౌరులుగా రిజిస్టరు చేసుకొని వారు, ఇష్టమైతే భారత పౌరులుగా రిజిస్టరు చేసుకోవచ్చు ఈవిధంగారిజిస్టరు చేసుకోవటానికి సింహళ ప్రభుత్వం ప్రత్యేకార్థనలు కలిగిస్తుంది. దీనివల్ల బలవంతంగా పనక్కు పంపివేయటం లేకుండా పోతుంది.

రెండుదేశాలమధ్యా అక్రమవలసను నిరోధించేందుకు గట్టి చర్యలు తీసుకొని విషయమైకూడా సమాధానం కుదిరింది.

సర్ జాన్ మంగళవారంనాడు ఢిల్లీ నుంచి బొంబయిమీదుగా కొలంబో బయలుదేరే ముందు ఢిల్లీ విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ ఈ ఒడంబడిక భారత సింహళాల సమస్యా పరిష్కారంలో మొదటి మెట్టని అన్నారు. పరిణామమే పరికి ఇక ఈ సమస్య అసలే వుండదని ఆశిస్తున్నామని కూడా అన్నారు ఒడంబడిక తమకు తృప్తిగా లేకపోతే దానిపై తాము వంతికంచేసేవారమే కాదంటూ, సింహళంలోని భారతీయ సంతతి ఆదేశపు పౌరులు కాదలుస్తున్నట్లయితే వారికి కూడా ఇది తృప్తికలిగింప గలదన్నారు. ఈ ఒడంబడికలో రెండు దేశాలమధ్యా రాకపోకల పౌరత్వాలు వృద్ధి కొనగలవని కూడా అన్నారు.

ఆసియాదేశాల బృందం ఏర్పాటే ప్రపంచ యుద్ధనివారణకు మార్గం

ఆగ్నేయాసియా ప్రధానుల సమావేశం

ఏప్రిల్ 28 మే 7 తేదీల మధ్య జరగగల సూచన

న్యూఢిల్లీ, జనవరి 19: ఆగ్నేయాసియా దేశాల ప్రధాన మంత్రుల సమావేశం ఏప్రిల్ 28 మే 7 తేదీల మధ్య జరగ గలదని సింహళ ప్రధాని సర్ జాన్ కొటేలవల ఇవ్వాళ అన్నారు ఈ సమయం సింహళ భారత దేశాలకు రెండింటికీ అనుకూలమేనని మిగతా దేశాలు సంగతి తెలియ లేదనీ కూడా ఆయనన్నారు.

ఈ సమావేశంలో పాటు ఈ దేశాల పత్రికల వారి సమావేశం కూడా ఒకటి జరపాలని వున్నదనీ, ఈ సంగతిని సింహళ పత్రికలకు తెలియచేస్తామనీ అన్నారు.

బర్మా ప్రధాని సమ్మతి

రంగూన్, జనవరి 19. సింహళ ప్రధాని ప్రతిపాదించిన ఆగ్నేయాసియా ప్రధానుల సభలో పాల్గొనేందుకు బర్మా ప్రధాని నూ అంగీకరించినట్లు అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. అయితే సభలో ఒక నిర్దిష్ట కార్యక్రమం మంటూ లేకుండా ఏమయినుకూలంగా జరుపుకుని పోవాలని ఆయన సూచించినట్లు కూడా తెలుస్తున్నది.

ఈ సమావేశం ఏప్రిల్, మే నెలల్లో కొలంబోలో జరుగుతుంది.

పాకిస్తానుకు జపాన్ వస్త్రాలు

3 కోట్ల రూపాయల సరుకు సప్లయికి ఒప్పందం

కరాచీ, జనవరి 18: 3 కోట్ల రూపాయల విలువగల జపాన్ వస్త్రాలను తెప్పించుకు నేందుకు పాకిస్తాన్ ప్రతినిధులు జపాన్ ప్రతినిధులతో టోక్యోలో సమావేశాలనికి వచ్చారు ఇంకా దిగుమతి చేసుకు నేందుకు సంప్రదింపులు జరుగుతున్నవి.

మలబారు రైతురక్షణ బిల్లు

మద్రాసు, జనవరి 19 మద్రాసు శాసనసభలో నిన్న మధ్యాహ్నం మలబారు రైతురక్షణ బిల్లుకు ఆమోదం తెలిపారు. అధ్యక్షులు సభను నిరవధికంగా వాయిదా వేశారు.

సింహళ ప్రధాని అభిప్రాయం

న్యూఢిల్లీ, జనవరి 18: మరో ప్రపంచయుద్ధం రాకుండా వెసేందుకు మార్గం ఆసియా దేశాల బృందం ఏర్పడటం ఒకటేనని సింహళప్రధాని సర్ జాన్ కొటేలవల అన్నారు.

ప్రపంచ వ్యవహారాల భారతీయ మండలి ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ ప్రపంచం రెండు ముక్కలుగా చీలిపోయివున్నందువల్ల, ఆ రెండు ముక్కలూ కూడా గౌరవించి, గణించేటటువంటి ఇటువంటి బృందం తలఎత్తటం అవసరమని ఆయన అన్నారు. ఆసియా దేశాల పునరుజ్జీవనానికి ఈ ప్రాంతంలో శాంతి అత్యవసరం. ఈప్రాంతంలోని ప్రజాస్వామ్య దేశాలన్నిటిలోనిబాధ్యతాయుతులంతా ఈ ఉద్దేశంతో నే వున్నారు. ఈ ప్రాంతి సమస్యలు ఈ దేశాల పరస్పర సహాయంవల్లనూమాత్రమే పరిష్కారం అవుతాయి. అందుకు మనం చిత్తశుద్ధితో ప్రయత్నించి, ఎవరో వచ్చి మనకు బదులు ఆ పని చేయాలని కూర్చోకుండా మనమే ముందిడుగు వేసినట్లు ఇతర ప్రపంచానికి చూపించగలిగితేనే అది పరిష్కారమవుతాయి. మన భవిష్యత్తు దయాధర్మ బిక్షాలమీద, విదేశీ యుద్ధనౌకలరాకమీద, వాయుధశక్తిని విస్తారంగా ఏర్పరచుకోవటం మీద ఆధారపడకు మన ప్రస్తుత ఆర్థిక స్థితిలో పెద్ద పెద్ద పేలుడు, సైనిక వ్యయం ఏ దేశమూ భరించలేదని వృథాభారం అవుతుంది. సైనా ఇందువల్ల ఆర్థికాభివృద్ధి కుంటుపడి, ప్రజలదైన్యం అధికమవుతుంది. కనుక ఆసియా వాయువులు ఎట్టి అనుమానాలు, అవిశ్వాసాలకు ఆస్కారం లేకుండా చేసుకోవటానికి స్వేచ్ఛగా మనసిచ్చి మాట్లాడుకోవటం అవసరం అందుకనే నేను ఇండోనీషియా, బర్మా, భారత, పాకిస్తాన్, సింహళ ప్రధానులు సమావేశం కావాలని సూచించాను. ఆసియా భవితవ్యం ఈ దేశాల పరస్పర సహకారం, సహాయాలపైనే ఆధారపడి వున్నదితన విషయానికొచ్చి తాను చూసుకోవలసిన తీరుణం ఆసియాకు అవన్నమైంది ఈ ప్రధానుల సమావేశం మనం, మన భవిష్యత్తు మళ్ళీ చుట్టు ముట్టు మన్నవి. పత్రులను గ్రహించే వున్నామనీ, మనకు నైతిక్యం మున్నదనీ చాటుతుంది. కుపంచేయబలసింది మన దేశాలలో ఉత్పత్తిని పెంపొందించుకొని ప్రజల కనీసావసరాలైన తిండి, బట్ట, ఇల్లు సమకూర్చుకోవటం అని ఆయన అన్నారు

'విదేశీ జోక్యాన్ని నిరోధించకతప్పదు'

సర్ జాన్ ఈ రాత్రి భారత ఆకాశవాణి ద్వారా ప్రసంగిస్తూ కశాబ్దాల తరబడి మన వ్యవహారాలలో విదేశీయుల జోక్యం వుంటూ వచ్చిందనుటల్ల ఫలితి మేమిటో స్వాతంత్ర్యం వల్ల తెలుసుకోన్న మనం ఇక మీదట అట్టి జోక్యాన్ని ఏ రూపంలోనూ, ఏ రీత్యానూ సహింప జాలమనీ, అట్టి జోక్యం ఎవరు చేసుకోదలచినా వారిని నిరోధించక తప్పదనీ అన్నారు. ఆసియా లో కలిగిన చైతన్యం ఈ నాడు ఈ ప్రాంతాలలో ఇటీవలే బలపరిధానాన్నుంచి విముక్తి నందిన అన్ని దేశాల ప్రజలందరిలో కనిపిస్తున్నదనీ, ఈ చైతన్యం అందరికీ ఒక ప్రాంతీయులుగా యేకంచేసి, పాంపస్కృతిక ఆర్థిక రంగాలలో విశిష్టమైన కలిగించాలనీ ఆయనన్నారు ఆగ్నేయాసియా ఈనాడు ఆర్థిక చిక్కులలో వున్నదని, ఈ దేశాలు పరస్పరం సహాయం చేసుకొంటూ యీ చిక్కులతో లగించుకోవాలనీ అంటూ, ఈ సందర్భంలో ఈ ప్రాంతానికి ఇతరులెవరైనా సహాయంచేయదలిస్తే దానిని పంతో షంతో స్వీకరిస్తామనీ, అయితే అట్టి సహాయాన్ని స్వీకరించదలసింది కలిగి యింటో తమ మాట అడ్డుచేసుకుండా చెలామణీ అయేటట్టి వ్యక్తి అని ఆయన అన్నారు

ఒరిస్సా గవర్నరు

కుమారస్వామి రాజాగారి నియామకం:

రాష్ట్రపతి భవన్ ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 18: శ్రీ పూసపాటి జగన్నాథ కుమారస్వామిరాజాగారిని ఒరిస్సా గవర్నరుగా రాష్ట్రపతి నియమించారని నేడు రాష్ట్రపతి భవన్ ప్రకటన వెల్లడించింది

ప్రస్తుత గవర్నరు ఖజల్ అలీగారు రాష్ట్ర పునర్నిర్మాణసంఘ అధ్యక్షులుగా నియమింప బడ్డారు.

సైగాన్, జనవరి 18: ఫ్రెంచి సేనలు ఈశాన్య లావోస్-సయాం సరిహద్దుల్లో వీట్మిన్‌ల ఆక్రమించుకున్న స్థానాలు పటణానికి 18 మైళ్ళవరకూ వెళ్ళినట్లూ, ఇంతవరకూ వీట్మిన్‌లవల్ల ఆటంక మేమీ కలగనట్లూ నేడు ప్రకటించబడ్డది.

నిన్న ఫ్రెంచి సేనలు లావోస్ ప్రభుత్వకేంద్రం నియాతియాన్‌కి దక్షిణంగా 125 మైళ్లదూరాన ఎదురుదాడి జరిపినవి ఈ వారంలో మధ్య లావోస్ ప్రాంతంలో తిరిగి పోరాటం చెలరేగవచ్చునని తెలుస్తున్నది.

ఆర్థికంగా వెనుకబడివున్న దేశాలకు సహాయం

అమెరికా తన మిగులు పంటను పంపాలని అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ సూచన

వాషింగ్టన్, జనవరి 18: దేశంలో పంటలో అదనంగా మిగిలివున్న పదుపులో కొంతభాగాన్ని ఆర్థికంగా వెనకబడివున్న మిత్రదేశాలకు సహాయం క్రింద పంపడానికి తనకు అధికారాన్ని ఇవ్వవలసిందని అమెరికా అధ్యక్షుడు ఐసన్‌హోవర్ కాంగ్రెస్‌ను ఆర్థికదళవరని వ్యవసాయ మంత్రి ఎజ్రా టెన్‌సన్ నేడు వెల్లడిచేశారు.

అమెరికాలో ఇట్టి మిగులు ప్రభుత్వం గుదాంలుగా 6500 మిలియన్‌ల డాలర్ల విలువ తేలివని వున్నాయి ఇవిగాక ఐసన్‌హోవర్ ఏమన్న అవసరం ఏర్పడుతుందేమోనని బజార్లలో మరో 250 మిలియన్‌ల డాలర్ల సరుకునూ నిల్వచేయదలచుకుంటున్నాడు ఇక ఈ నిల్వల్లోంచి, ఇతర దేశాలసహాయం నిమిత్తం ఎంత ఎంత ఉపయోగించదలచింది, ఎట్లు ఉపయోగించదలచింది. ఈయన నేడు గురువారం వాడు కాంగ్రెస్‌కు పంపించే సందేశంలో వివరిస్తాడు. టెన్‌సన్ చెబుతున్న దాన్నిబట్టి ఐసన్‌హోవర్ ఇట్టి సహాయం నిమిత్తం 1000 మిలియన్‌ల డాలర్ల సరుకును మొత్తం సరుకులోంచి కేటాయించవచ్చునని తెలుస్తున్నది. ఈ 1000 మిలియన్‌ల డాలర్లను మూడు సంవత్సరాలలో ఈ సహాయం నిమిత్తం వినియోగించవచ్చునని, ఇది యిప్పుడు అమెరికా చేస్తున్న పాంతరిక సహాయ పథకాలకు అనుసంగికంగా వుంటుందని కూడా తెలుస్తున్నది

రైల్వేలలోదూరప్రయాణీకులసంఖ్య తగ్గుదల

నగర పరిసరాల్లో ప్రయాణీకులసంఖ్య హెచ్చుదల

బొంబాయి, జనవరి 18. సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు శ్రీ హీరాపళ్ళిమ రైల్వేజనరల్ మేనేజరు ముఖర్జీగారలు ఈ నేడు విలేకరుల సమావేశంలో ఈ పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ 1953 లో రైళ్లలో దూరప్రయాణం చేసేవారిసంఖ్య తగ్గిందనీ, నగర పరిసర రైళ్లలో ప్రయాణం చేసేవారి సంఖ్య హెచ్చిందని చెప్పారు.

దేశమంతటా ఆర్థిక మాంద్యమే దూర ప్రయాణీకులసంఖ్య తగ్గడానికి కారణమని వారు తెలిపారు.

1939 లో నగర పరిసరరైళ్లలో 8 కోట్ల 85 లక్షలమంది ప్రయాణం చేసివుండగా 1951 లో 8 కోట్ల 71 లక్షలమంది, 1952 లో 14 కోట్ల 51 లక్షలమంది, 1953 లో 14 కోట్ల 69 లక్షలమంది ప్రయాణం చేశారని సెంట్రల్ రైల్వేజనరల్ మేనేజరు తెలివాడు.

ఇప్పటున్న బళ్లతో నగర పరిసర రైళ్లను యెక్కువతడవలు నడప వీలు లేదనీ, కొత్తరైళ్లకు అర్థరు యిచ్చారని యిద్దరూ చెప్పారు

రైల్వేలలో అధికారుల అవినీతిని అరికట్టడానికి కృషి జరుగుతున్నదని తెలిపారు.

పురపాలక సంఘాలను మహిళలకు అప్పగించాలి

శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ సూచన

మధుర, జనవరి 19: దేశంలోని పురపాలకసంఘాలన్నిటిలో సభ్యురాండ్రు అడవాళ్ళే ఉండాలని శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ (ప్లానింగ్ కమిషను సభ్యురాలు) ఇవాళ ఇక్కడికి వచ్చిన సందర్భంలో తెలియజేశారు. గాంధీగ్రామంలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఆమె ఇలా చెప్పారు.

"ఆడవాళ్లు ఇంటిదగ్గిర ఏమి పని చేస్తారో, పురపాలకసంఘాలు గ్రామాల్లో అవేపనుల నిర్వహించాలి స్త్రీ తనఇంటిని చక్కగా, అందంగా పరిశుభ్రంగా ఉంచుకోవడం తెలిస్తే పురపాలకసంఘాన్ని కూడా బాగా నిర్వహించగలదు మన దేశంలో మహిళలు మంచిపనిమంతులవాడ దేశ నిర్మాణానికి వారిసేవను మనం గైకొనాలి ఆడవాళ్లను నమ్మి వారికి ప్రధానమైన బాధ్యతను అప్పగించాలి."

"పంచవర్ష ప్రణాళిక సమీక్షించి దేశంలో నిర్మాణమైన, లేక నిర్మాణమౌతున్న ప్రాజెక్టుల ప్రగతిని చూస్తే మన దేశం గర్వించదగును. సమాజ, జాతిసౌఖ్య కేంద్రాలవల్ల దేశంలో కాలుగోలంతుప్రజ లాభం పొందుతున్నారు ఈఉద్యమాలు ప్రజల దౌర్బల్యాన్ని చూరగొన్నవి భారతదేశ ఆర్థికసౌభాగ్యానికి ఈపంచవర్ష ప్రణాళికను అన్ని పార్టీలవారు గౌరవించి అమలు జరపాలి"

"పంచవర్ష ప్రణాళికలో పంచుసేవా కార్యక్రమాల నిమిత్తం 2,069 కోట్లలో రూ 500 కోట్లు కేటాయించబడింది విదేశంలో సైనా ఇంతి పనిజరిగిందా కి 480 పంచుసేవా కార్యక్రమాలకు ఇంతివరకు దు 16 లక్షల 71 వేలు గ్రాంట్లు ఇవ్వబడినవి మార్చిలోపల మరి తొమ్మిది లక్షలు వెచ్చింపబడగలవు మధ్యతరగతి కుటుంబాలకు సహాయపడటానికి మధుర పురపాలక సంఘంవారు తమ పరిశ్రమలు ప్రారంభించాలి ఢిల్లీలో 500 మంది సహాయకులకు ఇండ్లు దగిలే పని లభించే ఏర్పాట్లు చేయగలిగాము పొదుపు చేయడంలో స్త్రీలు బాగా కృషి చేయాలి."

నేడే చూడండి
సరికొత్తగా...
అంతా యనివాళ్లే!
CHETANA

గంటల పంచాంగం

శ్రీ విజయ సం॥ పుష్య బహు॥ ప్రథమ 1954 సం॥ జనవరి 20 బుధవారం బహు॥ ప్రథమ వ 8.26 ఆ॥ తె 6-36 తర్వాత శు॥ 6-48 ల 8-30 కు.

బహు॥ ద్వితీయ జనవరి 21 గురువారం బహు॥ ద్వితీయ వ 9.14 ఉ॥ 24.0 తర్వాత శు॥ 7-31 ల 9-14 కు.

ఆంధ్రపత్రిక

ఒకరికొకరు తోడ్పడుదాం ఉదయన్ముదియాము వన్ మనుజులందున్ కడు జాగరూకతన్ గనిపెడుదాము కరాయుధుల్ పరస్పరమదర్శకమగుం కెంగ్. (మహాకవి కవి)

శ్రీ విజయ సం॥ పుష్య బహు॥ ప్రథమ

బుధవారం

నదీ లోయల ప్రాజెక్టుల నిర్మాణం

నదీలోయల ప్రాజెక్టుల నిర్వహణకు మంత్రులతో ఒక సంస్థను, ఇంజనీర్లతో ఒక సంస్థను ఏర్పాటుచేయడాన్ని గురించి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని ప్లానింగ్ శాఖామంత్రి శ్రీ గుల్జరీలాల్ నందాగారు వెల్లడించారు అధికారోద్యోగ దృష్ట్యానేగాక, పరిశ్రమల అభివృద్ధి, స్థానిక దృష్ట్యాకూడా ఈ నదీ లోయల ప్రాజెక్టుల నిర్మాణం శీఘ్రంగా పూర్తికావలసి వున్నది. ఒక్కొక్క ప్రాజెక్టుకు ఒక్కొక్క ప్రత్యేక సంస్థను ఏర్పాటుచేయడం వాంఛనీయమని లోగడ కేంద్రప్రభుత్వం భావించింది. కాని 'దామోదర్ వాలీ కార్పొరేషను' వలె చేస్తున్న తీరు చూస్తే, అట్టి ప్రత్యేక కార్పొరేషన్ల వియోజకత్వం మాత్రం చాలదనీ, అట్టి కార్పొరేషన్ల కార్యక్రమాన్ని పరిశీలిస్తూ, పర్యవేక్షణ చేయడానికి మరొక సంస్థ అవసరమని తోస్తున్నది.

వివిధ నదీలోయల ప్రాజెక్టుల నిర్మాణక్రమాన్ని నిర్ణయించడం అత్యంత ప్రధానమైన విషయం. కృష్ణా, గోదావరీ ప్రాజెక్టులలో ఏ ప్రాజెక్టును ముందు ప్రారంభించి తే రాష్ట్రానికి, దేశానికి ఎక్కువ ఉపయోగకరంగా వుంటుందో రాష్ట్ర ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాలేకుండా వున్నది అంతేగాదు. కృష్ణానదీలోయ అభివృద్ధికి సంబంధించిన మూడు ప్రాజెక్టులలో ఏ ప్రాజెక్టును ముందు ప్రారంభించాలన్న విషయంపైకూడా ఆంధ్ర ప్రభుత్వానికి ఒక ఖచ్చితమైన అభిప్రాయం ఇంతవరకూ లేదు కనుకనే పంచవర్ష ప్రణాళికలో కృష్ణానదిపై ఒక ప్రాజెక్టును చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించి వున్నప్పటికినీ, రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ఒకేదిజను ప్రాజెక్టులను సూచించి, ఆ ప్రాజెక్టులలో ముందు చెనుకల నిర్ణయాన్ని ప్లానింగ్ కమిషన్ కే వదలివేసింది.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల అవసరాలను తెలుసుకొని, వాటిలో ఏప్రాంతం అవసరాలను ముందు తీర్చవలసివున్నదో గ్రహించగల అవకాశం ప్లానింగ్ కమిషన్‌కు గాక రాష్ట్ర ప్రభుత్వానికే విశేషంగా వున్నది కాని మన రాష్ట్ర ప్రభుత్వం స్వీయబాధ్యతలను గుర్తించి వర్తించగల శక్తిని, సామర్థ్యాన్ని ఇంతవరకూ పొందలేదు.

ఈ లోపాలన్నింటినీ పరిహరించి దేశంలోని వివిధ ప్రాంతాల అవసరాలను ఆకళింపు చేసుకొని, వివిధ ప్రాజెక్టుల ప్రయోజనాలను పరిశీలించి ముందు చెనుకల క్రమాన్ని నిర్ణయించడానికి అన్ని రాష్ట్రాల ప్రతినిధులు గల ఒక సంఘాన్ని ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం. ఈ సంఘం కేవలం ప్రాజెక్టులను పరిశీలించి నిర్మాణ క్రమాన్ని నిర్ణయించడంతో తృప్తి పొందక, తన నిర్ణయాలు ఏ విధంగా అమలు జరుగుచున్నదీ గమనించుతూ వుండటం కూడా అవసరం. ఈ సంఘం పరోక్షంగా ఈ ప్రాజెక్టుల నిర్మాణ బాధ్యతను వహించవలసి వుంటుంది ఈ సంఘం సూచనలను గమనించి వాటిని అమలు జరపడానికి శాసనసభ దర్యలు తీసుకునేందుకు ఒక మంత్రివర్గ ఉపసంఘాన్ని కూడా నియమించగలమని శ్రీ నందా సూచించారు. మంత్రివర్గ ఉపసంఘాలనేవిరికి పని శీఘ్రంగా జరగదు మంత్రివర్గ ఉపసంఘం, ఇంజనీర్ల సంఘంవారి ప్రతిపాదనలపై, అంతిమ నిర్ణయం చేయడానికేగాక, ఇంజనీర్ల సంఘ నిర్ణయాలను అమలు చేయడానికి ప్రయత్నించాలి అందుకు అవసరమైన దర్యలను మాత్రమే తీసుకోవాలి

ఈ రెండు సంఘాలు, తమ బాధ్యతలను నిర్వహించ కల్గిన వివిధశాఖల నదీ లోయల ప్రాజెక్టుల నిర్మాణం ఒక దశకాన్ని అనుసరించి ప్రారంభమై పూర్తి కాగలదు.

సింహళ-భారతఒడంబడిక

మూడు రోజుల సంప్రతింపుల ఫలితంగా సింహళ భారతీయ సమస్యపై ఈ రెండు దేశాలకూ ఒడంబడిక కుదిరింది పర్ జాన్ కొటెలవాలా, సింహళ ప్రధానమంత్రి అయినప్పట్నుంచీకూడా, ఈ సమస్యను ఏదోవిధంగా పరిష్కరించివేయగలనని ప్రకటిస్తూ వచ్చారు పాకిస్తాన్, భారత దేశ ప్రధాన మంత్రులతో సంప్రతింపులకుకొలంబోనుంచి బయల్దేరేముందు, ఢిల్లీ చేరిన వెంటనే వారు సింహళ భారతీయ సమస్యపై ఒప్పందం కుదరగలదని ప్రకటించారు సింహళ ప్రధాన మంత్రి సుహృద్భావాన్ని ప్రదర్శించగా భారత ప్రధానమంత్రి విశేష ఔదార్యాన్ని చూపినారు. అందువలన సేఢిల్లీ సంప్రతింపులు ప్రారంభం కావడంతో సేఫలప్రదమైనవి. కాని ఈ ఢిల్లీ ఒప్పందం సింహళ భారతీయ సమస్యను పరిష్కరించలేదు సింహళ భారతీయులకు ఇది సమ్మతంగాదు

ఈ సమస్య ఇప్పటికీ పదిపదిహేను సంవత్సరాలుగా రెండు దేశాల నాయకులనూ కలవరపెడుతున్నది దాదాపు ఎనిమిదిలక్షలమంది సింహళ భారతీయులను అయోమయ స్థితిలో వుంచింది. అప్పట్నుంచీ ఎన్నిప్రయత్నాలు జరిగినా ఈ సమస్యమాత్రం పరిష్కారం కాలేదు. నెహ్రూజీ కొటెలవాలాకు పూర్వం సింహళ ప్రధానమంత్రిగా వుండిన డిడ్లీ సేనానాయకేగారు భారత ప్రభుత్వ ఖిప్రాయాలనుగాని, సింహళ భారతీయుల అభిమతాన్నిగాని గమనించకుండా భారత పాకిస్తాన్ పౌరసత్వ చట్టాన్ని తయారుచేశారు.

ప్రస్తుతం ఢిల్లీలో జరిగిన ఒప్పందం ఈ శాపవాన్ని మార్చడంలేదు. సింహళంలోని భారతీయులను ఈఒప్పందం ద్వారా మూడుతరగతులుగా విభాగిస్తున్నది పౌరసత్వ శాసనం ప్రకారం సింహళ పౌరులుగా రిజిస్టరైనవారు మొదటి వర్గం. వీరి ప్రస్తుతస్థితికి ఎలాంటిభంగమూ రాదు. వీరిని వదలివేసినా ఇంకా దాదాపు నాలుగు లక్షలమందిస్థితి అయోమయంగానే వుంటుంది వీరు సింహళ పౌరులుగా రిజిస్టరు కావడానికి రెండేండ్ల గడువును ఢిల్లీ ఒప్పందం నిర్ణయించింది ఈ గడువులోగల వీరందరూ రిజిస్టరు కావడానికి తగిన ఏదుపాయాలను కల్పించవలసిన బాధ్యత సింహళ ప్రభుత్వానికే లేదు వీరే తాము సింహళ నివాసులమని ఋజువు చేసుకోవలసి వుంటుంది ఈనిబంధనల ప్రకారం సింహళ పౌరసత్వాన్ని పొందలేని వారందరూ సింహళానికి అక్రమంగా వలసవచ్చినట్లే పరిగణింపబడుదురు వీరందరూ భారతదేశానికి తిరిగి వెళ్లవలసివారే.

సింహళ భారతీయ సమస్యపై ఇంతవరకూ ఈ రెండు దేశాలకూ సమాధానం కుదరకపోవడానికి రిజస్టరు కాకుండా వుండిపోయిన భారతీయుల భవిష్యత్తుపై ఇరువైపులకూ అంగీకారం కుదరకపోవడమే ప్రధాన కారణం భారత ప్రధానమంత్రి ఈ విషయమై పట్టుబట్టకపోవడంవల్ల నే ఇప్పుడు ఈ సమస్యాసంబంధ్యమైంది ఇది సింహళ భారతీయులకు తృప్తికరంగా వుండకపోవచ్చును. కాని దాదాపు ఒకటిన్నరలక్షలమందికి భారతదేశంలో పునరావాసం కల్పించడంతో సింహళంలో వుండిపోయిన భారతీయుల సమస్యలు పరిష్కారమైపోయే అవకాశం వున్నప్పుడు, భారత ప్రభుత్వం అందుకు సమ్మతించడమే మంచిది. రెండులక్షల మందికి భారత ప్రభుత్వం పునరావాసం కల్పించలేకపోయినా, ఇవన్నీ ఎలా వున్నా ఆసియా రాజ్యాలన్నీ అనేక విషయాల్లో ఏకవిధానాన్ని అనుసరించవలసి వున్నప్పుడు వాటిమధ్య స్నేహసంబంధాలు పెంపొందుటకు ప్రతిబంధకాలుగావుండే అట్టి సమస్యలను, కొంత త్యాగం చేయడం అవసరమైనా, పరిష్కరించివేసుకోవడం అవసరం అదృష్టితో ఈ ఒప్పందాన్ని సాధించినందుకు సింహళ, భారత ప్రధానమంత్రులిరువురూ అభినందనీయులు.

కళ్యాణీ కాంగ్రెసుకు ప్రధాని ప్రయాణం

త్రోవలో అలహాబాదులో స్వాగతం

అలహాబాదు, జనవరి 19: కళ్యాణీ వెళ్ళుతూ ప్రధాని పండిత నెహ్రూ విమానంలో నేటి ఉదయం యిక్కడికి వచ్చారు. గవర్నరు, కాంతమంది మంత్రులు, ఉన్నత సివిల్ మిలిటరీ అధికారులు చాలామంది స్థానిక కాంగ్రెసు ప్రముఖుల విమానాశ్రయంలో వారికి స్వాగతం చెప్పారు.

పండితుడు పరవరి ఆదంతా భవనానికి వెళ్లి కొంత కాలమైన తరువాతే మేళాప్రాంతము పందిళ్ళ కేంద్ర 'రంగ్రోలు రూపొందు వెళ్లారు. సంధ్య వేళకు తయారు చేసిన పథకాలను అధికారులు ప్రధానికి చూపారు. 'రంగ్రోల్ రూపు ఎలా వని చేస్తున్నదీ ప్రధాని తెలుసుకున్నారు. అక్కడి నుండి ఒక జీపులో త్రివేణీ సంగమానికి వెళ్లారు. శ్రీ జలా ప్రయాణీకుల సమూహం వారికి జయజయధ్వానాలతో స్వాగతం చెప్పారు.

పంచవర్షప్రణాళికమొదటిమూడేండ్లలో సాధించిన విశేషాలు

వ్యవసాయక, పారిశ్రామిక వస్తువుల ఉత్పత్తి పెరిగి ధరలు అదుపులోకి వచ్చినవి

న్యూఢిల్లీ, జనవరి 18: పంచవర్ష ప్రణాళిక మొదటి మూడు ఏండ్ల నిర్వహణలో దాని లక్ష్యాలు చాలవరకు సాధింపబడినవని ప్లానింగ్ కమిషనువారు ప్రచురించిన నమికలవల్ల తెలుస్తోంది.

ఈ మూడేండ్లలో సాధించిన విశేషాలు: (1) వ్యవసాయక, పారిశ్రామిక ఉత్పత్తి పెరుగుదల. (2) ధరల పరిస్థితిని అదుపుచేయుటం. (3) సమితి మైన ఆర్థికవ్యవస్థను స్థాపించటం.

1952-53 లో ఆహారధాన్యాల ఉత్పత్తి 1950-51 లో కంటే 44 మిలియన్ టన్నులు పెరిగింది. పత్తి నూలు 1950-51 లో 1179 మిలియన్ పౌండ్లు కాగా 1952-53 లో 1450 మిలియన్ పౌండ్లకు పెరిగింది జూట్ మిల్లుబట్ట విషయంలో ప్రణాళిక కాలానికి పెట్టుకొన్న 4700 మిలియన్ గజాల ప్రాప్యం దాదాపు సాధించబడనుయున్నది.

ఇనుము ఉక్కు ఉత్పత్తి విషయంలో ప్రభుత్వ ఉక్కు కర్మాగారస్థాపనకు జర్మన్ కంపెనీతో ఒడంబడిక చేసుకోవటమైంది త్వరలో ఇనుము ఉక్కు కంపెనీ, భారత ఇనుము ఉక్కు కంపెనీ, మైసూరు ఇనుము ఉక్కు కంపెనీల విస్తృతి కార్యక్రమాలు చాలా ముందుకు వెళ్ళాయి.

సిమెంటు ఉత్పత్తి 1950-51 లో 2.69 మిలియన్ టన్నులు కాగా 1952-53 లో 3.5 మిలియన్ టన్నులకు హెచ్చింది

చిత్తరంజన్ ఇంజన్ కర్మాగారం ఈ కాలంలో ఉత్పత్తి ప్రారంభించి అప్పటికే 100 ఇంజన్లను నిర్మించింది.

విశాఖపట్నంలోని హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్రంలో ప్రణాళిక రెండేండ్లలో 8000 టన్నుల ఓడలు 6 నిర్మింపబడ్డవి.

ఈ మూడేండ్లలో ప్రణాళిక క్రింద దాదాపు పదమూడు కోట్ల ఖర్చు చేయబడుతుంది. మొదటి ఏడాది అనగా 1951-52 లో 261.5 కోట్లు, రెండవ ఏడాది 828.5 కోట్లు ఖర్చు అయింది. ఈ యేడాది (1953-54) 418 కోట్లు అవుతుంది. ఈ మూడేండ్లలో రాష్ట్ర ప్రభుత్వాల అదనపు పన్నుల ద్వారా 80 కోట్లు రాబట్టాయి. ఇకమీదట ఇంకా మరిన్ని ప్రణాళికలను అమలు జరపవలసివుంది కనుక రాష్ట్ర ప్రభుత్వాలు ఇంకా ఎక్కువ డబ్బు అవసరంగా రాబట్టవలసి వుంటుంది. ఈ కాలంలో కేంద్ర రాష్ట్రాలకు 188 కోట్లు ఇచ్చింది. ఇందులో 168 కోట్లు ఋణంగా. విదేశాలనుంచి లభించిన సహాయం 188 కోట్లు. ఇది అమెరికా నుంచీ, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్ లతో సహా కొలంబో పథక దేశాలనుంచీ, ఫోర్డ్ ఫౌండేషన్ నుంచీ, వార్సునుంచి వచ్చింది. అంతర్జాతీయ బాంకునుంచి ఋణరూపేణా కూడా కొంత సహాయం చేకూరింది.

ఈ మూడేండ్లకాలంలో పారిందబడిన మరికొన్ని ముఖ్యవిశేషాలు. 5 లక్షల ఎకరాల భూమి పునరుద్ధరణకు చేయబడింది. 1.5 మిలియన్ ఎకరాల భూమి నదీ ప్రాజెక్టులవల్ల పొలాలకు వచ్చింది. 4,25,000 కి॥లో వాట్ల విద్యుచ్ఛక్తి అదనంగా ఉత్పత్తి అయింది. 1952 ఆఖరు వరకూ మైనర్ ఇరిగేషన్ పనులు ద్వారా 2.5 మిలియన్ ఎకరాలకునీటి వసతి కలిగించబడింది. సింధ్రీ ఎరువుల ఫాక్టరీ నిర్మాణం పూర్తికావటంతో అమ్మోనియా సల్ఫేటు ఉత్పత్తి 1951 లో 46,804 టన్నులున్నది. 1952-53 లో 3,52,000 టన్నులకు పెరిగింది. మొదటి 2½ ఏండ్లలో 1751 కాలీలు, 12,770 బావులు నిర్మింపబడ్డవి. జాతీయరహదారులకు 240 మైళ్ళ రోడ్లు మొదటి రెండేండ్లలో, పూర్తిఅయినవి ఇంకా 450 మైళ్ళ మేర రోడ్లు వేయబడుతున్నవి. 17 కొత్త పంటలవల్ల కట్టబడుతుయింది. ఇంకా 30 కట్టబడుతున్నాయి రాష్ట్రాల ఆధీనంలో 7,200 మైళ్ళ రోడ్లు వేయటమో బాగుచేయటమో జరిగింది.

ఇటలీలో ప్రభుత్వ నిర్మాణ కలాపం

పాన్‌ఫానీ నాయకత్వాన కొత్త మంత్రివర్గం

రోమ్, జనవరి 18: ఇటలీలో కొత్తప్రభుత్వాన్ని క్రిస్టియన్ డెమొక్రాట్ పార్టీనాయకుడు ప్రొఫెసరు అమింటోర్ ఫాన్‌ఫానీ నేడు ఏర్పాటు చేశారు.

ఈ ఏర్పాటుతో జనవరి 15 నాటి ప్రభుత్వం రాజీనామాతో నిర్వర్తించిన కార్యక్రమాలు తిరిగి ప్రారంభమైనట్లయింది.

ఇప్పుడు ప్రధాని అయిన ఫాన్‌ఫానీ 42 ఏండ్ల వయస్కుడగు ఆర్థిక శాస్త్రాధ్యాపకుడు తన పార్టీలో అన్ని వర్గాలకు తృప్తికరమైన విధంగా తన మంత్రివర్గాన్ని నిర్మించారు.

మద్యనిషేధం రద్దు చేయరాదు

ప్రభుత్వానికి పశ్చిమ కృష్ణాకాంగ్రెసు విజ్ఞప్తి

విజయవాడ, జనవరి 18: "మద్యనిషేధ చట్టమును రద్దు చేయరాదు ప్రజలచే త్రోసివేసి, అడిబ్బుతో ప్రభుత్వం పడదడం అని నిరసనం" అని పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యవర్గం వారు మొన్న మధ్యాహ్నం శాసనసభ్యుల కార్యదర్శి గారి అధ్యక్షతన సమావేశమై, ఆంధ్ర ప్రభుత్వానికిసూచిస్తూ తీర్మానం చేశారు.

మద్యనిషేధంవల్ల, జనసామాన్యము ముఖ్యంగా కార్మికుల జీవనాధారం కోల్పోవటమైనది శాసనసభ్యులు, ఇదివరకే ఈ విషయం ప్రభుత్వానికి తెలియజేశారని, ఆంధ్ర ప్రభుత్వానికిసూచిస్తూ తీర్మానం చేశారు.

మద్యనిషేధంవల్ల, జనసామాన్యము ముఖ్యంగా కార్మికుల జీవనాధారం పడారని, కొందరు దొంగబట్టీలు పెట్టి దొంగతనంగా సారా అమ్ముతున్నారు కాబట్టి మద్యనిషేధాన్ని కట్టుదిట్టంగా అమలుజరపడానికి బదులు రద్దు చేయాలనడం సమంజసంగా దని, కొన్ని రాజకీయ పార్టీల స్వప్రయోజనం కోసం, ఈచట్టాన్ని రద్దు చేయాలని కృషిలో ఆందోళన జరగిస్తున్నవని, ప్రభుత్వం ఈ ఆందోళనకు లొంగరాదని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

లోగడ అధికారపక్షాలతో నియమింపబడిన కమిటీల ద్వారా అని లేనిచోట్ల కొత్తకమిటీలు వేసి, మద్యనిషేధచట్టము అయ్యప్రదమగునట్లు ప్రచారంచేయాలని కోరారు.

కాంగ్రెసు సేవకులు తమ గ్రామాలలో మద్యనిషేధాన్ని గురించికూడా ప్రచారంచేయాలని విజ్ఞప్తిచేయడమైనది.

జిల్లా రాజకీయ పాఠశాలలను ఏప్రిల్ నెలలో 15 రోజులు జరిపి అందులో శాఖాకారాలో 100 మందికి మించకుండా (విద్యార్థులు సహా) 500 మంది కార్యకర్తలను తయారు చేయటకు నిశ్చయించారు. ఇందుకు అవసరమైన పథకాలను చేయుటకు అధ్యక్షులకు అధికారమిచ్చారు.

రొంపేరు భూముల పంపకం

రెవెన్యూ మంత్రికి ప్రగడ కోటయ్యగారి విజ్ఞప్తి

కర్నూలు, జనవరి 18. శ్రీ ప్రగడ కోటయ్య ఎం. ఎల్. ఎ. గారు, యీ వేళ, రెవెన్యూ మంత్రి శ్రీ కోటిరెడ్డి గారిని సందర్శించి, రొంపేరు బంజరు భూముల పంపిణీ విషయంలో ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయానికి రావలెనని విన్నవించారు.

భూములను అక్రమించుకొన్నవారి మధ్య క్రమంగా తగాదాలు పెరుగుతున్నవని, కొన్ని సందర్భాలలో దౌర్జన్యాలు కూడా జరుగుతున్నవని, పేదవ్యవసాయదారులను సహకార సంఘాలు యేర్పాటుచేసి 99 ఏళ్లపాటు యీ భూములను కౌలుకి అప్పజెప్పాలని కోటయ్యగారు సూచించారు. ఈ భూములకు పాసు పుస్తకాలు కల్పించడానికయ్యే ఖర్చుమొత్తమును, ధాన్యరూపంలో ప్రభుత్వం రైతులవద్ద నుండి వాయిదా కౌలుగా వసూలు చేయవచ్చునని కూడా కోటయ్యగారు సూచించారు.

బంజరుభూములను పేద వ్యవసాయదార్లకు పంచిపెట్టే విషయం ప్రభుత్వం, ఒక విధానాన్ని అవలంబించదలచిందని, ఆ విధానం క్రింద రొంపేరు భూములను, ప్రస్తుతం ఆక్రమించుకొని ఉన్నవారిలో అర్హులైనవారికి యివ్వడం జరుగుతుందని, యీ కొలఖదులలోగా ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావచ్చునని రెవెన్యూ మంత్రి కోటిరెడ్డిగారు చెప్పారు.

గృహనిర్మాణ సహకార సంఘాలకు అప్పుగా రెండు లక్షలు మంజూరు

కర్నూలు, జనవరి 19: రాష్ట్రంలోని గృహనిర్మాణ సహకార సంఘాలకు గాను, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండవ అర్థభాగంలో రెండు లక్షల రూపాయల అప్పుగా ఆంధ్ర ప్రభుత్వం మంజూరు చేసిందని సహకార సంఘాల రిజిస్ట్రార్ కె. యస్. సుబ్రహ్మణ్యంగారు ఇవాళ ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

ప్రభుత్వం కలుగజేసిన ఈ సదుపాయాన్ని పశ్చిమగోదావరి జిల్లాలో గల ఇండస్ట్రియల్ సొసైటీ వివిధ ప్రాంతాలలో గల ఇండస్ట్రియల్ సొసైటీలకు తిగ్గజప్పతి అనే కాకినాడ రిజిస్ట్రార్ ప్రకటించారు.

20 వేల చేనేత కార్మికులకు సహకారసంఘాలలో సభ్యత్వం

ప్రాథమిక సహకార సంఘాలను గూడా 700 కి పెంచాలని నిర్ణయం

కర్నూలు, జనవరి 19: వచ్చే పంటకాలం (1955) మార్చి నెలాఖరుకల్లా సుమారు 20 వేలమంది చేనేత కార్మికులను సహకారసంఘాలలో చేర్చుటకు, ప్రాథమిక సహకారసంఘాల సంఖ్యను గూడా 650 నుంచి 700 కి పెంచుటకు ఆంధ్ర రాష్ట్ర సహకార శాఖ నిర్ణయించిందని, సహకారసంఘాల రిజిస్ట్రార్ శ్రీ కె. సుబ్రహ్మణ్యంగారు యీరోజు పత్రికా విలేఖరులతో చెప్పారు.

రాష్ట్రంలో ఉన్న మొత్తం 8 లక్షల మగ్గాలలోనూ, 108000 మాత్రమే సహకార సంఘాలక్రిందకు వచ్చాయని, ఎక్కువ మంది చేనేతవారిని సహకార సంఘాలలో చేర్చ నీ క్రమంతోపాటు, చేనేతవారికి పంపత్పిరం పాడుకుడా చేతివింజా మగ్గాలను అందజేయడానికి అనేక స్కీములు ఆలోచనలో ఉన్నవని, ప్రాంతీయ మార్కెటింగ్ అభివృద్ధిని యిదివరకే వివరించడమైంది ప్రస్తుతం కుటీర పరిశ్రమగా ఉన్న చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి ఆధునిక పద్ధతులు అవలంబించి, పట్టణాలలోనూ, పట్టణాలలోనూ, చేనేతపరిశ్రమను ప్రజాదరణ పొందేట్లు చేయడానికి యీ అభివృద్ధి పథకాలు దోహదపడుతాయని తెలియజేశారు.

రాష్ట్ర చేనేత బోర్డువారు అదనంగా యీ పాలసు చేనేత పరిశ్రమను పెంపుచేయడం, యేర్పాటు చేశారనీ, యిది వరకు రెండు తీర్థ తీర్థాలలోనూ, రాజమండ్రిలోనూ ఉన్నవని చెప్పారు. ఈ విధంగా ప్రాథమిక సంఘాలలో ఉత్పత్తి అయిన వస్త్రాలు కొని, యీ రాష్ట్రంలో నూ, యితరరాష్ట్రాలలోనూ, ఉన్న చేనేత వస్త్ర విక్రయశాలలకు పంపుతాయని తెలియజేశారు. అధునిక మైన చేనేత పరికరాలు, మగ్గాలు వగైరా వస్తయిచేసి, చేనేత వస్త్రోత్పత్తి అధికం చేయాలని ఆలోచనలో ఉన్నదని శ్రీ సుబ్రహ్మణ్యంగారు చెప్పారు. చేనేత వస్త్రాల మీద గురించి ప్రచారం చేయడానికి కొత్తరకాల డిజైనులు ప్రజలకు పరిచయం చేయడానికి ఆ. భా. చేనేత బోర్డు వారు అన్ని పంపులు పున్న పంచారశకటాలను తయారుచేయించి వస్తయిచేసిందని చెప్పడం జరిగింది.

సుంకరకల్లు సూలు మిల్లు కడుపు కూలా దాదాపు మూసి, సుంకరకల్లులో తప్ప, భారతదేశంలో యింకెక్కడా చేనేత సహకార సంఘాల యాజమాన్యపు సూలు మిల్లు లేదని యిలాంటి మిల్లును యీ దేశంలో యేర్పాటుచేయడం యిదే ప్రథమమని యీ మిల్లులోను ప్రస్తుతం 5 వేల కగుగ్గు ఉన్నవనీ, వీటి సంఖ్యను 11 వేలకు పెంచాలని సంకల్పించబడిందని, 11 వేల కగుగ్గు అమర్చినప్పుడు 2 లక్షల 500 వేల్ల నూలు ఉత్పత్తి కాగలదని అంచనా అని సుబ్రహ్మణ్యంగారు తెలియజేశారు. సుంకరకల్లు మిల్లులో మరో 3 వేల కగుగ్గు యేర్పాటుచేయడానికి గాను చేనేత పెన్షనుండుమంచి 5 లక్షల రూ. లు మిల్లుకు అప్పు ఇవ్వవలసిందిగా ఆంధ్రప్రభుత్వం ఆ. భా. చేనేత బోర్డుకు శిఫారసు చేయదలచిందని ప్రతిశాఖామంత్రిపట్టణంలోనూ, మేజరు పంచాయతీ గ్రామాలలోనూ చేనేతపరిశోధన యేర్పాటుచేయాలని ప్రభుత్వం సంకల్పిస్తున్నదని సుబ్రహ్మణ్యంగారు తెలియజేశారు.

ఒరిస్సా ముఖ్యమంత్రిపై పార్టీ విశ్వాస ప్రకటన

కటక్, జనవరి 19: ఒరిస్సా ఎసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నేడు జస్టిస్ కృష్ణచౌదరిగారి జాయకత్వం పట్ల సంపూర్ణవిశ్వాసం ప్రకటించింది ముఖ్యమంత్రిపదవికి తానుసమర్పించిన రాజీనామాను గురించి చర్చించటానికి జస్టిస్ కృష్ణ చౌధరీ ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు. మాజీ ముఖ్యమంత్రి హరేకృష్ణ మహతాబ్ కూడా దీనికి హాజరయినారు.

పంచవర్ష ప్రణాళిక

ఆంధ్ర ఉద్యోగులలో హెచ్చుడిగారి చర్చలు

మదనపల్లి, జనవరి 19: ప్లానింగ్ కమిషను సలహాదారు శ్రీ వి. యస్. హెచ్చుడిగారు యీ వారి ఆంధ్ర రివిన్యూబోర్డు భవనాలలో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖాధిపతులతో పంచవర్ష ప్రణాళిక కార్యక్రమము విభాగాన్ని గూర్చి సంప్రదింపులు జరిపారు.

రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీ కే. యం. ఉన్నితన్ శ్రీ యం.పి.పాయి రెవిన్యూ బోర్డు కార్యదర్శి శ్రీ కొమ్మలూరి సుబ్బరాయుడు, ఆంధ్ర భవనాల చీఫ్ ఇంజనీరు శ్రీ యం. ఫ్రెడరిక్ డిప్యుటీ చీఫ్ ఇంజనీరు శ్రీ పి. విశ్వనాథాచారి ముఖ్యగుమాస్తా సమావేశానికి హాజరయ్యారు.

పంచవర్ష ప్రణాళిక

ఆంధ్ర ఉద్యోగులలో హెచ్చుడిగారి చర్చలు

మదనపల్లి, జనవరి 19: ప్లానింగ్ కమిషను సలహాదారు శ్రీ వి. యస్. హెచ్చుడిగారు యీ వారి ఆంధ్ర రివిన్యూబోర్డు భవనాలలో ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ వివిధ శాఖాధిపతులతో పంచవర్ష ప్రణాళిక కార్యక్రమము విభాగాన్ని గూర్చి సంప్రదింపులు జరిపారు.

రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీ కే. యం. ఉన్నితన్ శ్రీ యం.పి.పాయి రెవిన్యూ బోర్డు కార్యదర్శి శ్రీ కొమ్మలూరి సుబ్బరాయుడు, ఆంధ్ర భవనాల చీఫ్ ఇంజనీరు శ్రీ యం. ఫ్రెడరిక్ డిప్యుటీ చీఫ్ ఇంజనీరు శ్రీ పి. విశ్వనాథాచారి ముఖ్యగుమాస్తా సమావేశానికి హాజరయ్యారు.

ఇండోచైనాలో యుద్ధవిరమణ

మాస్కో సూచన

లండన్, జనవరి 19: ఇండోచైనాలో పిట్మన్‌లకూ, ఫ్రెంచి బలగాలకు యుద్ధవిరమణ జరగాలని మాస్కో రేడియో నేడు తిరిగి ఉద్ఘాటించిందనీ, పక్షాలు రెండూ ఇండోచైనా పొలాలు తమవేనని నిలిచి పోరాడుతున్నట్లు ఆరోపించినట్లు ప్రకటించింది.

20 వ తేదీన కొరియా ఖైదీల అప్పగింత

భారత అధికారుల ప్రకటన

పోర్టు, జనవరి 19: కమ్యూనిస్టులతో తమ ప్రతిపాదనకు సమాధానం ఇచ్చినా, ఇవ్వకపోయినా, తాము 21 వేలమంది కమ్యూనిస్టు వ్యతిరేక ఖైదీలను మిత్రరాజ్యాధి కారులకు అప్పగించడం భారతదేశపు భారతరక్షకుల కార్యక్రమమని భారత కాళ్ళాదారి సైన్య కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

కమ్యూనిస్టుల విముఖత

కమ్యూనిస్టులకు పోరుండా ఉన్న కొరియాయుద్ధ ఖైదీలను వారిని బందీలుగా పట్టుకున్న పక్షాలకు అప్పగిస్తామని జనరల్ తిమ్మయ్య చేసిన ప్రతిపాదనకు కమ్యూనిస్టులు నేడు తీవ్ర విముఖతను తెలియజేశారని పెకింగ్ రేడియో వెల్లడించింది.

తన నిర్ణయాన్ని గురించి మరొకసారి ఆలోచించ వలసిందిగా కమ్యూనిస్టులు తిమ్మయ్యగారిని కోరారు. కాని తాము కేవలం ఖైదీలను అప్పగించి పెట్టుకు నేడే తేదీ మాత్రం తెలియజేయలేదు.

తుంగభద్ర ప్రాజెక్టు క్రిందసాగు

రైతులకు చేయవలసిన సహాయంపై అధికారుల చర్చలు

కర్నూలు, జనవరి 19: తుంగభద్ర ప్రాజెక్టుక్రిందగల ఆయకట్టును పొలాలకి నీటిమళ్లించటంలో రైతులకు సాయపడటానికి అవసరమైన విధానాలను గురించి పరిశీలించడానికి వివిధ శాఖల ప్రధానోద్యోగుల సమావేశం ఈనెల 28 వ తేదీన ఆదోనిలో జరుగుతుందని అధికారిక్యా ఇవాళ తెలుస్తున్నది.

రాయలసీమ అభివృద్ధిబోర్డు కమిషనరు, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీరు, సహకారసంఘాల రిజిస్ట్రారు ఈసమావేశంలో పాల్గొంటారు. రెవిన్యూబోర్డు సభ్యులు శ్రీయన్నిశాన్ అధ్యక్షతన సమావేశమౌతారు.

నెల్లూరులో దొంగతనం

గోపాలరెడ్డిగారి భార్య నగల అపహరణ

నెల్లూరు, జనవరి 19: నిన్నరాత్రి, రెజవాడ గోపాలరెడ్డిగారి మామగారైన శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారింట్లో దొంగలు పడి తోడుకొని పోయారు.

గోపాలరెడ్డిగారి భార్య, తండ్రిగారి మేడ పైన తమ పిల్లలతో నిద్రిస్తుండగా, దొంగలు లోపల ప్రవేశించి, ఆమెను భయపెట్టి, వంటిమీద వెయ్యి రూ. ల విలువగల నగలు దొంగకిచ్చివేయటం, తలుగా పిల్లవాడు మేల్కొనివస్తు ప్రారంభించగా దొంగకాళికి బుద్ధి చెప్పారు.

పోలీసు వారు కేసు నమోదు చేస్తున్నారు. (స్వ. వి.)

అనకాపల్లిలో దొంగతనం

5 వేల రూ. ల ఆస్తి చోరీ

అనకాపల్లి, జనవరి 16: నిన్నరాత్రి శ్రీ కడిమిశెట్టి త్రిరామమూర్తిగారి ఇంట్లో దొంగలుపడి సుమారు 50 తులాల బంగారపు వస్తువులన్నూ 800 తులాల వెండి వస్తువులన్నీ ద

దక్షిణాఫ్రికా జైళ్ళు

యూరోపియనేతర ఖైదీలపట్ల హింసాకాండ

జోహాన్స్‌బర్గ్, జనవరి 17: దక్షిణాఫ్రికా జైళ్ళలో యూరోపియనేతర ఖైదీలను ఏ విధంగా హింసిస్తారో మూడేండ్లు ఆ జైళ్ళలోనే పార్టుగా పనిచేసిన గెర్రీ బోథా ఒక పత్రికకు తెలియజేశారు.

యూరోపియనేతర ఖైదీలు జైళ్ళలోకి వచ్చినప్పుడు వారికి నిబంధనలు, ప్రవర్తనావియుక్తులు తెలియచేయటం కూడా దెబ్బలు, తిన్నులజ్జారాని పనుల ఇట్లా జరగటం ఎన్నో సార్లు చూశానని, ఏ ఖైదీఅయినా లొంగకుండా ఎదురు తిరిగాడంటే అతన్ని చంపివేశారన్నదే కాకుండా బోథా అన్నారు. ఈ పార్టీర్ల బరువూలియం ఖైదీలను హింసించడమేనని, పెద్ద ఉద్యోగులు తమ భక్తిచూపినప్పుడు ఫిర్యాదులు చేయవద్దని, చేస్తే తిర్యాతి తినుకా సి జరుగుతుందనీ వారు ముందుగానే ఖైదీలకు తెలియచేస్తారనీ అయనన్నారు.

మహాత్మాగాంధి మనుమడు మణిలాల్ గాంధి, ప్రముఖ గ్రంథకర్త ఫ్రెడ్రాట్రూప్ ఈ జైళ్ళలోని స్థితిగతులనుగురించి ఇదేవిధమైన విమర్శ చేశారు. దక్షిణాఫ్రికా న్యాయశాఖ మంత్రి ఈ ఆరోపణలను కొట్టివేశారు. ఏ శాఖకూడా తప్పులు జరిగితే తగ్గాలు, పర్వులు, తిప్పు పనిజరగదు. డ్రెయిన్లు, పిట్టిపరళరా స్కిములుగురించి తెలుసు అయితే రాబడికి తగ్గటుగా ఖర్చు వుండాలి లేకపోతే స్వయంలోపకం కాలేదు. మీళుప్పుడు యింకోరస్తారనుకోరాదు అభిమానించేవారికి తెలిం చాలి. లేకపోతే యేమీ బాధించుకోలేరు. ప్రపంచంలో ఎవ్వరూ కూడ ఆంధ్రకుగాని మరి రాష్ట్రానికి గాని విధంయిచ్చారు. స్వయం పరాధీనపై ఆధారపడండి. మీరందరూ సమష్టిగా కృషిచేసి చక్కని భవిష్యత్తు నిర్మించుకోవాలి. మీ పట్టణం చాలా ప్రశాంతంగా వున్నందుకు అనందిస్తున్నాను గతంలోను యిప్పుడుకూడ యీ పట్టణం ప్రాధాన్యతకలదే"

ఛైయిర్మన్ గారువందనములర్పించారు.

ఇతరసంస్థల సందర్శనం

సిదిన గవర్నరుగారు ఆంధ్ర సెంటిఫిక్ కంపెనికి వెళ్లారు. అటన శ్రీ చలపల్లి రాజాబాబు, రామబాధబాబు, లక్ష్మీపతిగారు స్వాగతమిచ్చారు. పద్మశ్రీ మేనేజరు శ్రీ పురుషోత్తమేశ్వరరావుగారు గవర్నరుగారికి కర్మాగారం చూపించారు. గవర్నరు అడుగుజరుగుచున్న వివిధశాఖల పనులగురించి అడిగి తెలిసికొన్నారు. సిదిన శ్రీ పి. వి. సుబ్బారావుగారు తియారైన వస్తువులు చూపించారు.

అనంతరం గవర్నరుగారు హిందూ కళాశాల సందర్శించారు. డాక్టరు కె. దేవరాజాచార్యులు, ప్రిన్సిపాల్ గౌరీబాధ శాస్త్రిగారు స్వాగతమిచ్చారు. జాతీయ కౌన్సిల్ కోర్ వారు గౌరవ విద్యార్థి అయిన శ్రీ కూచి నారాయణమూర్తి, వై. అనంతనారాయణమూర్తిగార్లు స్వాగతపత్రాలు చదివారు.

సిదిన గవర్నరుగారు మున్సిపల్ రహదారి బంగళాకు వెళ్లారు. అటన శ్రీ మల్లికార్జునుడు (పబ్లిక్ ప్రాసిక్యూటరు) బరిసింహారావు (ఛైయిర్మన్) డా॥ అమ్మంతి రామకృష్ణ, గొట్టిపాటి బ్రహ్మయ్య, పసల కృష్ణమూర్తి, యొదుగుసుయాడి శ్రీ మారిరావు, కె. వి. రమణయ్యనాయుడు గార్లతో గోష్ఠి జరిపారు. (స్వ. వి)

న్యాయవాద సంఘం స్వాగతం

ఎట్టిన న్యాయవాది సంఘంవారు ఒక స్వాగతపత్రం సమర్పిస్తూ హైకోర్టు న్యాయపరిధి మచిలీపట్నం పుత్తిమ పట్టణం కాగలదనీ, చక్కని నీటి వసతులు కలదనీ, హైకోర్టు వారికి సంబంధించిన సిబ్బందికి కావలసిన విద్యాధి వసతులు లభ్యం కాగలవనీ తెలిపారు. చాకలి కార్యక్షేత్రవాలు నిర్మించ వాగ్దానమని సూచించారు. ఒకానొకప్పుడు పుట్టిన న్యాయస్థానమైన పదిన కిలానీ అదాలత్ యీ పట్టణంలో వుండేదని కూడా పేర్కొన్నారు. శ్రీ త్రివేది అధ్యక్షతన ఆంధ్రరాష్ట్రం త్వరలో ఆంధ్ర వైభవాన్ని చాటుతూ ప్రథమ రాజధాని కెంపిన రాష్ట్రం కాగలదని ఆశిస్తున్నామని స్వాగతపత్రంలో వివరించారు.

మద్రాసు నగరంలో ప్రజారోగ్య స్థితి

మద్రాసు, జనవరి 19: మద్రాసు ప్రజారోగ్యశాఖ డైరక్టరు మద్రాసు నగరంలో జనవరి 2 వ తేదీతో అంతమైన వారంలో కలరా బుల్లుకి తిగిలిందనీ, మరణాలు తేలి తెలుపుతున్నారు. 40 మందికి మనూ తిగిలిందనీ అందులో 5 గురు మరణించారనీ గూడా తెలియచేస్తున్నారు. 58 జనవరి 3 వ తేదీ నుంచి, డిసెంబరు 26 వరకు నగరంలో కలరా 40ర్7 మందికి కలర పోకి 627 గురు మరణించారు. 467 మందికి మరూచిపోకి 91 మంది మరణించారు పరిస్థితి మంతితేలో ఈ 12 మాసాలో 46110 మందికి కలర తిగిలి 22019 మంది, మరూచి 2705 మంది కలిగి 1009 మంది మరణించడం సంభవించింది.

బందరు రేవు అభివృద్ధి అవకాశాలు

(1-వ పేజీ తరువాయి)

విశాలమైన స్థలం వున్నది హైకోర్టు హైపవరు తగినది కాబట్టి పరిశీలించ కోరుచున్నాము"

గవర్నరుగారు కృతజ్ఞత తెలుపుతూ యిలా అన్నారు:

మీ పట్టణంలో డ్రెయినేజి సిస్టమును చాలాఖర్చు అవుతుంది సిస్టమును పూర్తికాగానే ఆర్థిక విషయాలను రించి ప్రభుత్వం ఆలోచిస్తుంది ఇదట వున్న రేవుకు చాలా ఆశ్చర్యాలు న్నాయి. సముద్రంలోకలిపే పాయ తరచు పూట పడుతుపోవడం దీన్ని తియ్యడంకోసం నిలఖర్చు పెట్టడం జరుగుచున్నది. కొంతకాలం క్రితం దీనికి ప్రత్యేకించబడిన ఒక చిన్న డ్రెడ్జరును కొని యిక్కడ శాశ్వతంగా వుంచే ఆలోచన జరుగుచున్నది.

ఇదివరకే అడ్డకట్ట పరిశీలనగురించి విన్నాను. దీనికి కొన్ని యిబ్బందులున్నవి. ఖరీదులు, ప్రభుత్వ కోశం ఎక్కువ చేయకుండు, పరిశ్రమ సమూర్తి కూడా పరిశీలించాలి గనుక అడ్డకట్ట పనులకాలను మన రాయబారకార్యాలయాలకు, వ్యాపార యేజన్సీలకు పంపుటకు ప్రభుత్వం యేర్పాట్లు చేస్తున్నది.

స్థానిక సంస్థల కార్మిక పరిపాలనా యంత్రాంగంలో అంతర్భాగమే వాటికి సంబంధించిన సమస్యలు జాగ్రత్తగా పరిశీలించాలి దీనికి సమయం కాగలదు ప్రభుత్వం తన న్యాయాధి పదవి చేస్తుందని భావించ కూడదు. ఏ శాఖకూడా తప్పించుకోవాలని ప్రయత్నించరాదు. ఇలా జరిగితే తగాదాలు, వర్షాలు, తిప్పు పనిజరగదు. డ్రెయినేజి, పిట్టిపరళరా స్కిములుగురించి తెలుసు అయితే రాబడికి తగ్గటుగా ఖర్చు వుండాలి లేకపోతే స్వయంలోపకం కాలేదు. మీళుప్పుడు యింకోరస్తారనుకోరాదు అభిమానించేవారికి తెలిం చాలి. లేకపోతే యేమీ బాధించుకోలేరు. ప్రపంచంలో ఎవ్వరూ కూడ ఆంధ్రకుగాని మరి రాష్ట్రానికి గాని విధంయిచ్చారు. స్వయం పరాధీనపై ఆధారపడండి. మీరందరూ సమష్టిగా కృషిచేసి చక్కని భవిష్యత్తు నిర్మించుకోవాలి. మీ పట్టణం చాలా ప్రశాంతంగా వున్నందుకు అనందిస్తున్నాను గతంలోను యిప్పుడుకూడ యీ పట్టణం ప్రాధాన్యతకలదే"

ఛైయిర్మన్ గారువందనములర్పించారు.

ఇతరసంస్థల సందర్శనం

సిదిన గవర్నరుగారు ఆంధ్ర సెంటిఫిక్ కంపెనికి వెళ్లారు. అటన శ్రీ చలపల్లి రాజాబాబు, రామబాధబాబు, లక్ష్మీపతిగారు స్వాగతమిచ్చారు. పద్మశ్రీ మేనేజరు శ్రీ పురుషోత్తమేశ్వరరావుగారు గవర్నరుగారికి కర్మాగారం చూపించారు. గవర్నరు అడుగుజరుగుచున్న వివిధశాఖల పనులగురించి అడిగి తెలిసికొన్నారు. సిదిన శ్రీ పి. వి. సుబ్బారావుగారు తియారైన వస్తువులు చూపించారు.

అనంతరం గవర్నరుగారు హిందూ కళాశాల సందర్శించారు. డాక్టరు కె. దేవరాజాచార్యులు, ప్రిన్సిపాల్ గౌరీబాధ శాస్త్రిగారు స్వాగతమిచ్చారు. జాతీయ కౌన్సిల్ కోర్ వారు గౌరవ విద్యార్థి అయిన శ్రీ కూచి నారాయణమూర్తి, వై. అనంతనారాయణమూర్తిగార్లు స్వాగతపత్రాలు చదివారు.

సిదిన గవర్నరుగారు మున్సిపల్ రహదారి బంగళాకు వెళ్లారు. అటన శ్రీ మల్లికార్జునుడు (పబ్లిక్ ప్రాసిక్యూటరు) బరిసింహారావు (ఛైయిర్మన్) డా॥ అమ్మంతి రామకృష్ణ, గొట్టిపాటి బ్రహ్మయ్య, పసల కృష్ణమూర్తి, యొదుగుసుయాడి శ్రీ మారిరావు, కె. వి. రమణయ్యనాయుడు గార్లతో గోష్ఠి జరిపారు. (స్వ. వి)

న్యాయవాద సంఘం స్వాగతం

ఎట్టిన న్యాయవాది సంఘంవారు ఒక స్వాగతపత్రం సమర్పిస్తూ హైకోర్టు న్యాయపరిధి మచిలీపట్నం పుత్తిమ పట్టణం కాగలదనీ, చక్కని నీటి వసతులు కలదనీ, హైకోర్టు వారికి సంబంధించిన సిబ్బందికి కావలసిన విద్యాధి వసతులు లభ్యం కాగలవనీ తెలిపారు. చాకలి కార్యక్షేత్రవాలు నిర్మించ వాగ్దానమని సూచించారు. ఒకానొకప్పుడు పుట్టిన న్యాయస్థానమైన పదిన కిలానీ అదాలత్ యీ పట్టణంలో వుండేదని కూడా పేర్కొన్నారు. శ్రీ త్రివేది అధ్యక్షతన ఆంధ్రరాష్ట్రం త్వరలో ఆంధ్ర వైభవాన్ని చాటుతూ ప్రథమ రాజధాని కెంపిన రాష్ట్రం కాగలదని ఆశిస్తున్నామని స్వాగతపత్రంలో వివరించారు.

మద్రాసు నగరంలో ప్రజారోగ్య స్థితి

మద్రాసు, జనవరి 19: మద్రాసు ప్రజారోగ్యశాఖ డైరక్టరు మద్రాసు నగరంలో జనవరి 2 వ తేదీతో అంతమైన వారంలో కలరా బుల్లుకి తిగిలిందనీ, మరణాలు తేలి తెలుపుతున్నారు. 40 మందికి మనూ తిగిలిందనీ అందులో 5 గురు మరణించారనీ గూడా తెలియచేస్తున్నారు. 58 జనవరి 3 వ తేదీ నుంచి, డిసెంబరు 26 వరకు నగరంలో 40ర7 మందికి కలర పోకి 627 గురు మరణించారు. 467 మందికి మరూచిపోకి 91 మంది మరణించారు పరిస్థితి మంతితేలో ఈ 12 మాసాలో 46110 మందికి కలర తిగిలి 22019 మంది, మరూచి 2705 మంది కలిగి 1009 మంది మరణించడం సంభవించింది.

సాయుధ పోలీసు దళాల పెంపుదల

ఆంధ్రప్రభుత్వ ఉత్తర్వు

[స్వకీయ విలేఖరి]

విశాఖపట్టణము, జనవరి 18 సాయుధ పోలీసుదళాలను 18 నుంచి 17 వరకూ పెంచనుని ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వము ఉత్తర్వులు జారీచేసింది ఈ ఉత్తర్వుల ప్రకారము సాయుధ పోలీసుదళములకు రిక్రూటు మెంటు యథాతథంగా జరుగుతూంది.

ఇక్కడ కమాండెంట్ శ్రీ మేజరు గద్దెగారు ఇక్కడి సాయుధ పోలీసు దళములను చాలా అదుపులో తీసుకువచ్చారు.

అదివరకు ప్రజలకు సాయుధ పోలీసుదళములంటే కొంచెం భయముగా వుండేది. ఇప్పుడదిలేదు.

జిల్లాకొక ఆయుర్వేద పాఠశాల

ఏర్పాటు చేయించాలని గవర్నరుకు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విజయవాడ, జనవరి 17: ఆంధ్రదేశంలో ప్రత్యేకంగా ఒక ఆయుర్వేద కళాశాలను, ప్రతి జిల్లాలను ఒక ఆయుర్వేద పాఠశాలను పెట్టాలని కోరుతూ, ఆంధ్ర ఆయుర్వేద వైద్య సంఘాల తరుపున శ్రీ ఉరిటి సూర్యనారాయణ మోహన్ తిరుపతులు గవర్నరు శ్రీ త్రివేది గారిని కలుసుకొని ఒక విజ్ఞప్తం చేశారు.

1938 సంవత్సరంలో ఆయుర్వేద వైద్యుల రిజిస్ట్రేషను పునరుద్ధరించ బడాలని, కనీసం భారత దేశంలోని యితర రాష్ట్రాలలో "బి" తరగతి వైద్యులుగా రిజిస్టరు కాబడిన ఆయుర్వేద వైద్యులను ఆంధ్ర ప్రభుత్వం "బి" తరగతి వైద్యులుగా గుర్తించాలని కూడ విన్నవించారు.

దేశీయ వైద్య మహాసభ

విజయవాడ, జనవరి 18: ఇరవై రెండవ దేశీయ వైద్యమహాసభ ఆంధ్రరాష్ట్ర దేశీయ వైద్య మహాసభ యీ నెల 30, 31, లేదీల్లో విజయవాడలోని గాంధిజీ మున్సిపల్ హైస్కూలులో శ్రీ వి. శ్రీ దువాయరు, పి. సూర్యనారాయణరావుగార్లఅధ్యక్షతన జరుగుతుందనీ మంత్రి శ్రీ పంతులయ్యగారు రెండవ బాధారణ సమావేశాలను ప్రారంభించుటకు అంగీకరించారనీ, కె. వి. శ్రీనివాసమూర్తిగారు శాస్త్రియోళ్ళు సమావేశానికి అధ్యక్షతవహించారనీ, అభ్యర్థన సంఘాధ్యక్షులు జాక్టరు శ్రీ యస్. హనుమంతరావుగారు ప్రకటిస్తున్నారు.

కడప మున్సిపల్ కౌన్సిలు

సభనుంచి అసమ్మతిగా ముగ్గురి నిష్క్రమణ

కడప, జనవరి 19: మున్సిపల్ బడ్జెట్ అందజాలను కొన్నింటి ఆమోదానికి ప్రతిపాదించేముందు గా, ఆ అందజాలను పరిశీలించేందుకు ఒక కమిటీని నియమించాలని, కాముచేసిన కూలీలకు వైద్యశాల ఒప్పుకొనిన కారణంగల్ల, ప్రతిపక్షపు ఉప్యులు శ్రీనివాసాచారి, పయ్యావుల రామయ్య, అబ్దుల్ ఖాదర్, రెడ్డియ్య గారలు నిన్న కౌన్సిలు సమావేశం నుండి అసమ్మతి సూచకంగా నిష్క్రమించారు

సమావేశానికి మున్సిఫ్ రహీంతుల్లా అధ్యక్షత వహించారు. కొన్ని సవరణలతో బడ్జెట్ అందజాలను కౌన్సిలువారు ఆమోదించారు

(స్వ. వి)

ప్రభుత్వ న్యాయవాదుల సంఘానికి గవర్నర్ ప్రారంభోత్సవం

హోదాలతోబాటు బాధ్యతల, విషయంలో శ్రద్ధ వహించాలని న్యాయమూర్తి సత్యనారాయణరావుగారి సలహా

మచిలీపట్నం, జనవరి 18: ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదుల సంఘానికి గవర్నరు శ్రీ త్రివేదీ నేటి సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

గవర్నరు శ్రీ త్రివేదీ, న్యాయ, ఆర్థికశాఖామంత్రి శ్రీ విశ్వనాథం, హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరావుగార్లు జిల్లాకోర్టు ఆవరణలోకి రాగానే జిల్లాజడ్జి శ్రీనివాస వరదాచారి, ప్రభుత్వ న్యాయవాది యం. శేషగిరిరావు, న్యాయవాద సంఘాధ్యక్షులు టి. వి. కృష్ణారావుగార్లు స్వాగతమిచ్చారు. శ్రీ శేషగిరిరావుగారు స్వాగతపత్రం చదివారు న్యాయమూర్తి శ్రీ సత్యనారాయణరావుగారు అధ్యక్షతవహించారు న్యాయవాద సంఘం తరపున గవర్నరుగారికి శ్రీ టి. వి. కృష్ణారావుగారు స్వాగతపత్రం సమర్పించారు.

గవర్నరుగారు తమ కృతజ్ఞత తెలియజేస్తూ న్యాయప్రదేశ్ లో క్రిమినల్, రెవిన్యూ కోర్టులలో తమ అనుభవాలను వివరించారు ప్రభుత్వమువారు తోడ్పడడం, పనిభారం తగ్గించడం ఆశక్యంగా పెట్టుకున్నందుకు సంఘాన్ని అభినందించారు, పూర్వం పట్టాలు ఇవ్వకపోగా జరిగేవనీ, యీ రోజుల్లో అలవ్యం జరిగేదికాదనీ పైగా ఎక్కువ తీరుకన్న పడవలసిన చోటికి కావనీ అన్నారు.

హైకోర్టుగురించి మంత్రిగారున్నప్పుడు గవర్నర్ తీసుకొస్తారనీ, ఎట్లా అన్నా దీనితో యేమీ సంబంధం లేకుండా న్యాయవాదులు తమ బాధ్యతలు నిర్వర్తించుకుంటూ పోవాలని ప్రోత్సహించారు.

మంత్రి శ్రీ విశ్వనాథంగారు మహాసభను ప్రారంభిస్తూ ప్రభుత్వ న్యాయవాదులకు జీతభత్యాలు ఎక్కువ చేయడం యోగ్యతబట్టి జరుగుతుందనీ వారియొక్క బృందంలోపట్ల తమకు కూడుధూతి కలదనీ అన్నారు.

కార్మిక ఆర్థికస్థితిగురించి ప్రస్తావిస్తూ రాష్ట్రానికి 2 కోట్ల రూ. లలోటు వున్నదనీ, 36 కోట్ల రూ. ల ప్రజాబుణం, యింకా 22 కోట్ల రూ. లు యిదివరకు ప్రారంభించబడిన యిరిగేషన్, విద్యుచ్ఛక్తి, ప్రాజెక్టుల పూర్తిచేయడానికి కావలసివచ్చారు. ఖర్చుతోపాటు బుణం పేరేరిందనుకోలేం అంతేకాకుండా ధ్యాత్ర ప్రజలకు పనికి మరి అడ్డపనిపుళ్ళు నివయంలో ప్రభుత్వం జాగ్రత్తగా పుండడం వలన పనిచేస్తుందనీ అన్నారు జీతాలతోపాటు ప్రస్తుతం తక్కువగా అవుతున్న ఎక్కువ కార్యభారం తోటి సమతుల్యం లేకుండా తమ ధ్యాత్రలు పెరగవేర్చాలని ప్రయత్నిస్తున్నారు.

శ్రీ సత్యనారాయణరావుగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు

గత నెలల వయస్సుగల మన మాతృదేశాన్ని మన శక్తి మేరకు ఉన్నతిలను ఉజ్జీవం చేస్తున్నది. రాష్ట్ర పౌరుల్యం పాధించుటలో న్యాయవాదులు తగిన పాత్ర నిర్వహించగలరని ఆశిస్తున్నాను. ప్రభుత్వ న్యాయవాదులు న్యాయ కార్యకర్తలు, ప్రభుత్వ న్యాయులకు అనుసంధాన ప్రయోజనులు. మీ వృత్తి అత్యంత గౌరవప్రదమైనది. హోదాతోపాటు బాధ్యతలు కూడ వున్నాయని మీరు కార్యాలు, హక్కులు కోరేముందు బాధ్యతలు మరువరాదు. స్వర్గీయ సర్దార్ వల్లభాయ్‌పటేల్ చెప్పినట్లు ప్రాథమిక హక్కులు రాజ్యాంగంలో పరిరక్షించబడినాయి కాని ప్రాథమిక బాధ్యతలు కూడా వున్నాయని గుర్తించాలి. ఇది మందరికీ పరిస్తుంది రాజ్యాంగం కొత్తగా కొన్ని దరఖాస్తులకు, వాదనలకు తావిచ్చింది. సర్వోన్నత కోర్టు కోర్టులలో పనిచేసి పోతున్నది. సమస్యా పరిష్కారానికై న్యాయవాదులు, న్యాయమూర్తులు కృషి చేయవలసి వున్నారు. కొరత ప్రభుత్వం అలవ్యం లేకుండా చట్టములు తియారుచేస్తూ వుంటే ఫలితం పరిధి నగలదు న్యాయం ప్రజా దీపకం కడం అవసరమైతే న్యాయం విరా కరిక్ష పడిపోతే న్న. విషయంనిజం కాకలదు చిరాకులగిలిగితే సమస్యల పరిష్కారంపైన న్యాయశాస్త్ర వృత్తి యొక్క హోదా, గౌరవం ఆధారపడి వుంటాయి"

సందేశాలు

సమావేశం జయప్రదంగా జరగాలని ఆశీర్వదిస్తూ సుప్రీంకోర్టు న్యాయమూర్తులు మహాజన్, మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి రాజమన్నారు ఎ. యస్ పి అయ్యర్, అడ్వకేటు జనరల్ పరపరాజా, రాజగోపాల్ గార్లు సందేశాలు పంపించారు.

న్యాయవాద సంఘ కార్యదర్శి శ్రీ వెంకటరావుగారు సందేశము అర్పించారు. న్యాయవాదిసంఘంవారు ప్రతినిధులకు పథ్యులకు ప్రత్యేక ఆహ్వానితులకు గవర్నరు ప్రభృతులకు తేనీటివిందు చేశారు.

అనంతరం గవర్నరుగారు విజయవాడ వెళ్లారు. (స్వ. వి)

హోమియో వైద్యానికి ప్రభుత్వ ప్రోత్సాహం

ఆర్థిక మంత్రికి గుడివాడ హోమియో కళాశాలవారి విన్నపం

గుడివాడ, జనవరి 19: రాష్ట్ర ఆర్థిక, న్యాయశాఖలమంత్రి శ్రీ కె. వి. విశ్వనాథంగారు మధ్యాహ్నం యిక్కడ ఆంధ్రరాష్ట్ర హోమియో ఆస్పత్రి కళాశాల సందర్శించారు కళాశాల ప్రిన్సిపాలు డా॥ ఎం. సుబ్రహ్మణ్యం కళాశాల సమస్యలు మంత్రిగారికి విన్నవించి, విన్నపపత్రం సమర్పించారు.

ఎలిమెంటరీ విధానం హోమియో కళాశాలను యిక్కడ ఏర్పాటు చేసిన తదాదిగా కళాశాల అభివృద్ధికి చేసిన ప్రయత్నాలను కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన సంఘాల నివేదికలు హోమియో వైద్యాన్ని గుర్తించవలసిందిగా అనేక సందర్భములు ప్రభుత్వానికి చేసిన శిఫారసులు, విషయం పత్రంలో పేర్కొన్నారు.

ఈ కళాశాలను, పశ్చిమ బెంగాలు ప్రభుత్వ హోమియో వైద్యశాఖకు, జనరల్ కౌన్సిలుకు అనుబంధించడమైనదని భారతదేశంలోని అరు హోమియో కళాశాలలో ఒకటిగా భారత ప్రభుత్వం ఈ కళాశాలను గుర్తించిందని, దక్షిణ భారతంలో హోమియో కళాశాల యిది ఒక్కటే గాబట్టి ఆంధ్రప్రభుత్వం తగుసహాయం చేయాలని, పత్రాన్ని ప్రతిలో కోరారు.

కళాశాల విద్యార్థుల తరపున గూడా స్వాగతపత్రం సమర్పించబడింది. ప్రాథమిక న్యాయవాది శ్రీ కర్రెడ్డి రామరావుగారు, యీ కళాశాల చేస్తున్న సేవ్రగృహి వివరిస్తూ, ప్రభుత్వం యీ సంస్థకు, హోమియో ఆస్పత్రికి సహాయం చేయాలని, ఉచితంగా హోమియో మందులిచ్చే ఔషధాలాయ కళాశాలకు అమర్చాలని కోరారు.

హోమియో వైద్యాన్ని గుర్తించడమన్నది కేవలం ఆంధ్రప్రభుత్వం చేతిలో లేదని అంటూ ప్రకాశంప్రభుత్వం యిదివరలో హోమియో వైద్యానికి 2 లక్షల రూ.ల కేటాయించిన సంగతి గుర్తుకు తెచ్చారు.

ప్రభుత్వం హోమియో వైద్యానికి కాయకల్పలు ప్రోత్సాహమిస్తుందని హామీయిచ్చారు. ఈ వైద్యంయొక్క ప్రాశస్త్యం ప్రజలు గుర్తించగలిగేటు కృషి చేయాలని సలహాయిచ్చారు.

మంత్రిగారు యిక్కడినుంచి బందరు వెళిపోయేముందు, కార్మిక వాడ సందర్శించారు పదిన ప్రజాసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ టి. కృష్ణమూర్తిగారు చెన్నూరు నియోజకవర్గంలో జరిగినవి కృష్ణపట్టం తరిక పనులను పిల్లలు అడిగి తెలుసుకున్నారు.

కరాచీ ఫుట్‌బాల్‌జట్టుపై హైద్రాబాద్ గెలుపు

హైదరాబాదు, జనవరి 18: నిన్న ఇక్కడ కరాచీయంగ్‌మన్స్ స్పోర్టింగ్ క్లబ్బుతో డ్రా చేసిన హైదరాబాదు పోలీసుజట్టు ఈవేళ ఎస్సిబిషన్ ఫుట్ బాల్ పోటీలో కరాచీజట్టును ఒకే ఒక గోలుతో ఓడించింది. గోలును ఇఫ్తికార్ చేశాడు.

హైదరాబాద్ ఫుట్ బాల్ సంఘాన్ని సీనియర్లలో ఎస్సిబిషన్ ఆటలాడేందుకు ఒక జట్టును పంపుతల సిందిగా సీనియర్ ఫుట్‌బాల్ సంఘం కోరింది. ఫిబ్రవరి మూడో వారంలో ఒకజట్టు సీనియర్లతో ఆడుతుంది. దానికి ఎస్. ఎ. రహీం శిక్షణనిస్తారు.

అనంతపురం టెన్నిస్

అనంతపురం, జనవరి 18: అనంతపురంలో టీస్ మెమోరియల్ ఎగ్జిబిషన్ అధ్యర్థాన్ని ఓపెన్ టెన్నిస్ పోటీలు జనవరి 30 నుంచి ప్రారంభమవుతాయి దరఖాస్తులు తుదితేదీ జనవరి 22 పురుషుల సింగిల్స్‌కు రు 5-0 0 డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌కు 10-0-0 ప్రవేశ రుసుము. దరఖాస్తులు వి. సుబ్రహ్మణ్యం, (కార్యదర్శి టీస్ మెమోరియల్ ఎగ్జిబిషన్, అనంతపురం) గారికి పంపాలి.

వెస్టిండీస్-ఇంగ్లండ్ టెస్ట్ క్రికెట్

కింగ్ స్టన్, జనవరి 18: మొన్నటి నుంచి ఇంగ్లండ్, వెస్టిండీస్‌ల మధ్య జరుగుతున్న మొదటి టెస్ట్ క్రికెట్ పోటీలో ఇంగ్లండు ఈవేళ ముగింపు సమయానికి ఫాలో ఆన్ అయే పరిస్థితి నిర్మించింది. వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్సులో చేసిన 417 పరుగులకు ఇంగ్లండ్ ఈవేళ సమాధానంగా 9 వికెట్లు నష్టానికి 168 పరుగులుమాత్రం చేయగలిగింది.

వెస్టిండీస్ నిన్న 407 పరుగుల చేసి ఈవేళ మరి 10 పరుగులకు అవుటయింది.

వెస్టిండీస్ 417;

ఇంగ్లండ్-బాట్సన్ (గోమెజ్) 8, హట్టన్ (బారెంటీస్) 24, మే (రామధిన్) 81, కాంప్టన్ (బారెంటీస్) 18, (రామ్సి రామధిన్) 16, వెయిలీ (అవుటుకాలేదు) 26, ఇరాన్స్ (బారెంటీస్)10, లాక్ (రామధిన్)4, కాడం (రామధిన్) 8, ట్రూమాన్ (గోమెజ్) 18, మూర్ (అవుటుకాలేదు)0, ఎక్స్‌ట్రాలు 16, మొత్తం 9 వికెట్లకు 168.

రేడియో

గురువారం, జనవరి 21 తేదీ

విజయవాడ

ఉ॥ 6.55 వ్యాకరణం, 7 తెలుగువార్తలు, 7-15 సుప్రభాతం (రి) పరిచయ, 7-30 సుప్రభాతం పరిచయ, 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలల విద్యార్థులకు, 1 సుప్రభాతం (రి) పరిచయ, 1-30 సుప్రభాతం (ఎ) పరిచయ, 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగువార్తలు 2 సుప్రభాతం (రి) పరిచయ, 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు, 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు.

సా॥ 5-30 వి. వి. కనకదుర్గ (రి), 6 సంగీతపాఠం, 6-15 జానపద గేయములు, జానపదగానం, 6-30 శాస్త్రీయసంగీతం (రి), 6-30 (గ్రామస్థుల కార్యక్రమం, 7 తెలుగువార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 గ్రామస్థుల (రి) 7-45 పురపాలకసంఘముల కృషి (పథకం), 8 టి ఎస్. కృష్ణా, పరమొలిన్, 9 ఆంగ్లమున వార్తలు 9-15 గీతాలు: యం. వి. రమణమూర్తి.

మద్రాసు (ఎ)

ఉ॥ 6-55 వ్యాకరణం, 7 వాద్యసంగీతం, 7-15 తెలుగువార్తలు 7-30 కె. వి. చెల్లప్ప (గాత్రం), 8 ఆంగ్లమున వార్తలు

మ॥ 12-30 మధ్యమిక పాఠశాలల విద్యార్థులకు(తెలుగు)1మహిళామండలి, 1-30 గీతమంజరి (రి) 1-40 హిందీలో వార్తలు 1-50 గానమంజరి (రి) 2 తెలుగువార్తలు 2-10 సుప్రభాతం (వి) పరిచయ 2-15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 4 ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు (తెలుగు) 4-30 పాశ్చాత్య సంగీతం (రి)

సా॥ 5-30 వి. మాణిక్యం జానపద స్వరం 6 ఆంగ్లమున వార్తలు 6-15 కె ఎస్ రాజలక్ష్మి (గాత్రం) 7 కాంతిటీ నిలయ విద్యార్థులకు 7-15 తెలుగువార్తలు 7-30 సివైతిత్వం వాయిలిన్ (తెలుగు) 7-45 సుప్రభాతం (వి) పరిచయ 8-15 మాయ పరకం యస్. రాజం (గాత్రం) 9 ఆంగ్లమున వార్తలు 9-15 చేటకాని అనుభవాలు (ఆంధ్ర ప్రదేశం) 9-30 సుప్రభాతం (వి) పరిచయ 10 పాశ్చాత్య సంగీతం (రి).

మద్రాసు (వి)

ఉ॥ 6-55 సుప్రభాతం (ఎ) పరిచయ 7 తెలుగువార్తలు వార్తలు 7-15 ఉదయగానము (రి) 7-30 సుప్రభాతం (ఎ) పరిచయ

మ॥ 12 కార్మికుల కార్యక్రమం 12-30 మధ్యమిక పాఠశాలల విద్యార్థులకు 1 గీతమంజరి (రి) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతమంజరి (రి) 1-50 తెలుగువార్తలు 2 విద్యార్థుల నిలయ విద్యార్థులకు 2.15 ఉన్నత పాఠశాలల విద్యార్థులకు 4-30 సుప్రభాతం ఎ పరిచయ.

సా॥ 5-30 సుప్రభాతం (ఎ) పరిచయ 6-15 యస్ కాళి చేణువు 6-30 గ్రామస్థుల కార్యక్రమం, గీతాలాపన, 7-30 కీర్తనాతత్వం, పండితారాధ్య సంప్రదాయం (ప్రవచనం), వి. లక్ష్మీనారాయణ రావు, 7-45 ఉస్తాద్ ఫయాజ్ ఖాన్ (రి), 8 తెలుగు కార్మిక జానపద గేయాలు, 8-45 సుప్రభాతం (ఎ) పరిచయ, 9-30 టి యస్. బాలసుబ్రహ్మణ్యం (గాత్రం), 10 శ్రోతలు కోరిన పాటలు (రి).

హైదరాబాదు

ఉ॥ 6-55 సుప్రభాత్ (రి), 7 తెలుగువార్తలు, 7-15 టి సులోచన: వీణ, 7 30 మళయాళీలకోసం గీతి, 8 ఆంగ్లమున వార్తలు, 8-15 హిందీలో వార్తలు 8-30 యస్ ఆర్ జోషీ: భజనలు, 8-45 అబ్దుల్ అజీజ్: జాజ్, ఘజల్.

మ॥ 12-30 హాల్కా ఫుల్కా గానాలు (రి), 12-50 మరాటీలో వార్తలు 1 శ్రీ సంబార్, 1-30 వాద్యవిరం, 1 50 తెలుగువార్తలు

సా॥ 5.30 అబ్దుల్ అజీజ్, జాజ్ ఘజల్, రి 45 ఎస్ ఆర్. జోషీ, భజనలు, 6 హారవ్యత కార్యక్రమం (ఉర్దూ), 6-40 హిందీ ప్రసంగములు, 6-45 (గ్రామస్థుల కార్యక్రమం, 7-45 కన్నడమున వార్తలు, 8 ప్రజలకు విజ్ఞప్తి: హైదరాబాదు ఆరోగ్యశ

అజంతా సిగరెట్లు
మరపమైనవి శ్రేష్ఠమైనవి.

మెషినరీ

మావద్ద అమెరికను పేట్రను (స్టాండు రాయి) బందరు పేట్రను మెల్లర్లు, ధాన్యం నపరేటర్లు, వాటరు పంపులు, చేదల మోటలు, ఫిల్టరు పాయింట్లు, చెరుకు గానుగులు (చిత్తూరుజిల్లాలో ఉపయోగించువికూడ) బాగాకు జేరన్లు, బ్రైటు పాప్టింగ్లు, బేలింగు ప్రెస్సులువగైరాలు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి

జోడీ అప్పారావు
యింజనీరింగు వర్క్సు
పోస్టుబాక్సు, నెం 8, కాకినాడ.

మూర్ఛ-అపస్మారము శాశ్వతనివారణ: ఈఅద్భుత మైన మందు, అబ్బు వచ్చినవెంట మూపనమానిన 1½ నిండ పైగు పెరుగు తున్నతో కూడా తప్ప రోగి వెంటనే స్వస్థుడగును ఇంగ్లీషులో వ్రాయుంది: Shri 108 Mahatma Ambar Das P O Chitrakot U P

కేసరి రత్నత్రయము

లోధ్ర

గర్భాశయ రోగ నివారిణి

స్త్రీలకు గలగు ఋతుశూలలు, అతిస్రావ శాకుండుట, అకాల విసర్జన, మైలాస్రావ గాను తక్కువగాను పోవుట, ఋతుమరోగము వంధ్యత హీనత, రక్తహీనత, మందబుద్ధి, అతిస్థూలత్వము, మూతిశాతము, కళ్ళ పొన్నులు, అరికాళ్ళు అరచేతులు మంట మొదలగు స్త్రీ సంబంధ వ్యాధులను అడచును

అమృత

రక్తశుద్ధి ద్రావకము

ఇది రక్తహీనత, మందబుద్ధి, అతిస్థూలత్వము, కళ్ల పొన్నులు, పోషణలేమి, మేహప్రమేహములు, ముఖసంకోచములు, విస్తుపు, కడుపులోమంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని ముఖమునకు తేజస్సును యిచ్చును.

అర్క

సర్వజ్వర నివారిణి

ఆహార, విహారఋతుభేద దోషంబుల వలన అన్నాశయమునందు క్రిమికూటములేరి వలనివిదములైన జ్వర రోగములు సంభవించుచున్నవి. వాతజ్వరము, పిత్తజ్వరము కఫజ్వరము, సన్నిపాతజ్వరము మరి యితర విషమజ్వరములను, కడుపులోప్లీహమును జ్వరగడ్డను తుదుర్చును

కేసరి కుటీరం
లిమిటెడ్
రాయపేట : మద్రాసు-14

తెనుగుజిల్లాలకు, నైజాముకు ఏజంట్లు.
శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు
విజయవాడ, సికింద్రాబాదు.

34 సంవత్సరముల అనుభవము గల
రెడ్డి అండ్ కో. (రజిస్టర్డు)
సర్వమేహవర్మరోగ నిపుణులు
కుష్ఠు, బొల్లి 3 గ్యారంటీ చికిత్స
కేటలాగు ఉచితము
రెడ్డి అండ్ కో., గోపాలపురం
తూర్పు గోదావరి జిల్లా (తమిళనాడు)

పిల్లల గ్రంథాలయాలు

మద్రాసు ఆర్థిక మంత్రి ఉపన్యాసం

మద్రాసు, జనవరి 19: రాష్ట్ర మంతటా కూడా పిల్లల గ్రంథాలయాలను స్థాపించ వలెనని అవి జయప్రదంగా పని చేయడంలో పిల్లల తల్లి తండ్రుల సహకారం అన్ని విధాల అవసరమనీ, మద్రాసు ప్రభుత్వ ఆర్థిక విద్యాశాఖా మంత్రి పి. సుబ్రహ్మణ్యంగారు నిన్న హాయంత్రం మంగళవారంనాడు పిల్లల గ్రంథాలయ తృతీయ వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

విద్యా శాఖా డైరక్టరు శ్రీ మతి ఒ. పి. శ్రీనివాసన్ వ్యాఖ్యాన మిచ్చారు. గ్రంథాలయాల ప్రత్యేకోద్యోగి శ్రీ ఎం. ఆర్. వెంకటాచలి మొదల్యార్ 1953 సం॥ర నివేదికను చదివారు. పిల్లల గ్రంథాలయానికి 4-14 వయస్సు మధ్యగల పిల్లలందరూ రావచ్చునని ఒక్క శుక్రవారంనాడు తప్ప మిగతా రోజుల్లో మధ్యాహ్నం 1 గం నుంచి 6 గం॥ల వరకు తెరవబడి ఉంటుందనీ, తెలియచేశారు. రూ. 1500 లు పుస్తకాలకు రూ. 1500 లు వసతి గృహాలకు మంజూరైనవనీ, 2½ ఇంగ్లీషు పుస్తకాలు, 176 తమిళ పుస్తకాలు-40 తెలుగు పుస్తకాలు కొనబడినవి ఇందులో పిల్లల సంఖ్య 560 ఈశాఖాలు గ్రంథాలయానికి వచ్చిన వారి సంఖ్య 17,292 'మురిళి' 'తమిళ్' అనే వ్రాతప్రతులు నిర్వహింపబడుతున్నవి లాలు ప్రక్క వి ఆటస్థలం గూడా ఉన్నవి పిల్లలకు సంబంధించిన పుస్తకాలను ప్రచురణకర్తలు అధికంగా ప్రచురించాలన్నారు.

విద్యామంత్రి పి. సుబ్రహ్మణ్యంగారు పిల్లలకు గ్రంథాలయాలు అవసరమనీ, కోరికలుగల పిల్లల సమస్యలను దక్కగా తీర్చి దిద్ది పైకి తేవలసి ఉంటుందనీ అన్నారు. పట్టి పంచ్చలు పట్నాల్లో నే గాక గ్రామాల్లోగూడా అవసరమని తెలియజేశారు. పిల్లల గ్రంథాలయానికి యీ 200/- 300/- మంచి హెచ్చు ఖర్చు గా దనీ, ప్రభుత్వం ఉపయోగానికి పర్యాత్రా పూనుకుంటే చాలా ఖర్చు అవగలదనీ పిల్లల తల్లి తండ్రులు ఇందుకు సహాయపడాలనీ చెప్పారు. జెప్టీ డైరెక్టరు ఎం. డి. పాళీ గారి అభివందనాల తర్వాతి, విషాద ప్రదర్శనంతో సభ ముగిసింది

మద్రాసు కౌన్సిల్

మద్రాసు, జనవరి 18: మద్రాసు కౌన్సిలు యీనాటి ఉదయం 11 గం॥ చేర్మన్ డా॥ పి. వి. రెడియార్ గారి అధ్యక్షతను సమావేశమై మద్రాసు రాష్ట్ర రైతుల ఋణబాధా శాశ్వతనివారణ దట్టమును దర్శించినది.

స్పెక్టేటరియట్ శాఖల మార్పులు

ప్రశ్నోత్తరముల కాలంలో శ్రీ టి. పురుషోత్తమ మొదల్యారు ప్రశ్నకు సమాధానంగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడిపోయిన కారణమున అవశిష్ట శాస్త్రీయ స్పెక్టేటరియట్ లోని శాఖల 12 నుండి 9 వరకు తగ్గించ బడినవనియు యీ ఏర్పాట్లు యొక్క వివరాలు ప్రభుత్వం ప్రకటించి సభ్యులకు యిదివరకే అందజేసినదని ముఖ్యమంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు చెప్పారు.

మూడిక పరిస్థితిలోగల పనికి అనుగుణ్యంగా వ్యయ కర్తవ్యము జరిగినదా యని శ్రీ మొదల్యారుగారు ప్రశ్నించగా ప్రభుత్వ పరిపాలనా వ్యయము దుబారా లేకుండా తగ్గించుట ప్రభుత్వం లక్ష్యమే అయినను, ఉద్యోగుల తొలగింపుల్ల వారికి కలిగే బాధను హృదయమైనంతవరకు లేకుండా చూడాలని కూడా ప్రభుత్వం ఉద్దేశ్యమని ముఖ్యమంత్రి అన్నారు.

ప్రతి మంత్రి అధీనంలో గల శాఖలన్నీ ఒక శాఖగా చేర్చివేసి ఖర్చు తగ్గించుట సాధ్యం కాదాయని గౌరవ సభ్యుడు అడిగగా కొన్ని శాఖలకు ఒక కార్యదర్శిని నియమించడంగాని ఎన్ని శాఖలున్నవో అన్ని మంత్రులను నియమించడంగాని సాధ్యపడే విషయం కాదని ముఖ్యమంత్రి జవాబు చెప్పారు. ప్రభుత్వ కార్యదర్శి పని తొందరగా పరిష్కారం అవటానికి రెడీ షేక్ పద్ధతిని తొలగించి సులభ మార్గం ఆలోచించ కాదాయని గౌరవ సభ్యుడు అడిగగా ముఖ్యమంత్రిగారు సమాధానం శెబుతూ యిప్పటి పద్ధతి వల్ల సమస్యలు పరిష్కారం కావటానికి కొంత వ్యవధి తీసుకొనుచున్నప్పటికీ పొరపాట్లు అన్యాయము జరగకుండా చూడడం ముఖ్య కర్తవ్యమగు పని అందువల్ల ప్రస్తుత పద్ధతి కొంతవరకు అవసరమై యున్నదనిఅన్నారు

అమ్మకాల పన్ను

అమ్మకాల పన్ను ఒక స్థలంలో వసూలు చేయడమా లేక యిప్పటివలె ప్రతిపాయింట్లలో వసూలు చేయడమా అన్న విషయమై ఆలోచన జరిపి నిర్ణయం చేయుటకు మద్రాసు ప్రభుత్వం వారొక అధికారుల కమిటీ నియమింప గలదనిరవివిన్యా మంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకరుగారు ఒక ప్రశ్నకు సమాధానంగ తెలిపారు.

శ్రీ తిమ్మారెడ్డిగారు

కర్నూలు, జనవరి 18: రాష్ట్ర ప్రభుత్వ స్థానిక సంస్థల పరిపాలనా శాఖామంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి గారు 21 వ తేదీ ఛోక్ పల్లి, అక్కడ పంచాయతీ బోర్డు కార్యాలయాలను తెరిచి వేస్తారు. అక్కడ కర్నూలుకు తిరిగివస్తారు.

చిత్రకారుల కర్తవ్యం

దివ్యజ్ఞానసమాజం అధ్యక్షుడు శ్రీ రామ్‌గారి ఉద్బోధ

మద్రాసు, జనవరి 18: "ఏదో ఒక రకమైన బాణీలో సుబాయాపరంగా బొమ్మలు వేయగలుగుతున్నందు కు మాత్రమే సంతోషించి పూరుకోక, చిత్రకారులైనవారు పదా పురాతనమైన కళాఖండాలను రచించడానికి ప్రయత్నిస్తూనే వుండాలని" దివ్యజ్ఞాన సమాజం అధ్యక్షుడు శ్రీ ఎస్. శ్రీరాం నిన్న హాయంకాలం మ్యూజియంలోని 'ఆర్టిస్టు అండ్ ఆథర్స్ ఎగ్జిబిషన్' వారు ఏర్పాటు చేసిన చిత్రకళా ప్రదర్శనాన్ని ప్రారంభించే సందర్భంలో అన్నారు. ఏ జాతి యొక్క జాగరిక లేదా అజాతిలో వుండే కళలస్థాయినిబట్టే తేలుతుందనీ, అందుచేత చిత్రకారులైనవారు ప్రజాభిప్రాయాలను ప్రతిబింబించటంతోనూ మాత్రమే ఆగిపోక, ప్రజా హృదయాన్ని నిత్యరూపిణమధాలలో సందర్శింపచేసేవిధంగా చిత్రకళను వాడినా, తద్వారా ఆత్మశక్తినాన్ని ఆత్మ వ్యక్తీకరణాన్ని పాదించాలని కూడా శ్రీరాం అన్నారు. భారతీయ జీవితంలో కళలద్వారా పాదించదగిన పునరుజ్జీవనం యింకా రావలసివున్నదని జ్ఞాపకం చేస్తూ, అట్టివారి కామం అవతి కాలంలో రావచ్చునని ఆశాభావాన్ని ఆయన వెల్లడించారు.

హెచ్. వి. రామగోపాల్ గారు వందనాలు అర్పించారు.

ప్రదర్శనంలో శ్రీ పి. ఎస్. పణికర్, హెచ్. వి. రాజగోపాల్, ఎల్. మునుస్వామి, పిలకా వరదరాజా రెడ్డి, జి. వి. లక్ష్మీనారాయణ, ఆర్. కృష్ణారావు, కె. శ్రీనివాసులు ప్రభృతులు వేసిన చిత్రాలు మొత్తం అరవై దాకా వున్నాయి ప్రదర్శనం యీ 21 వరకు తెరచివుంటుంది.

బళ్లారి తాలూకా ఆంధ్రసభలకు మద్రాసు ప్రతినిధులు

మదరాసు, జనవరి 19: ఆంధ్ర రాష్ట్ర దక్షిణ పరిరక్షణ కమిటీవారు శ్రీ బులుసు పాపయ్యశాస్త్రిగారి అధ్యక్షతను మొన్న వారియింటిలో సమావేశమై యీ దిగువ తీర్మానాలను గావించారు.

(1) ఆంధ్రరాష్ట్ర దక్షిణ పరిరక్షణ ప్రాంతాలలో నివసించే ప్రజలు ఆ ప్రాంతాలలో మహాసభలు బహిరంగ సభలు ఏర్పాటుచేసి ఆయా ప్రాంతాలవారి కష్టాలను గురించి ఆందోళన పొగించాలనీ హృదయమైన చోట్లలో యీ సభలకు ఆంధ్ర మంత్రులు హాజరై యీ ఉద్యమాలకు చేయూతని విజ్ఞప్తి చేయవలసిందిగా కోరుతున్నారు.

(2) ఇండియా ప్రభుత్వం నియమించిన ఉన్నతాధికార కమిషను ఎదుట పరిరక్షణ విధానాంశములను గురించి వివరాలను తెలియజేయుటకు ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వం నియమించే ప్రతినిధులు అఖిలపక్ష అధికార కమిటితో ప్రజలు పర్యటనపై భేటీ అంతిమం పేకరించి పనిలో పనిగా పరిశీలించాలని యీ కమిటీ వారు విన్నవిస్తున్నారు.

(3) బళ్లారి తాలూకా మొత్తం యందు ఫిబ్రవరి 7 వ తేదీన జరుగనున్న బళ్లారి తాలూకా ఆంధ్రమహాసభకు క్రియాశీలురు వి. లక్ష్మీనారాయణ కార్యదర్శి శ్రీ కె॥ శాస్త్రి, ఇ. వేణుగోపాలరెడ్డి, భిట్టిపోలు హనుమంతుడు సుందరరావు, కోతూరి సుబ్రహ్మణ్యం చెట్టి, వి. యస్. శర్మ, బి. ఎస్ శాస్త్రి, వి. నారాయణస్వామి వాయుడుగార్లను ప్రతినిధులుగా పంపడానికి సభవారు తీర్మానించారు

బందరులో సంక్రాంతి వుత్సవం

బందరు, జనవరి 14: స్థానిక లలిత కళాపరిషత్తు ఆధ్వర్యమున నిన్న మధ్యాహ్నం దుర్గామహాల్ లో జిల్లాజడ్జి టి. యస్. పి. వరదాచారి గారి అధ్యక్షతనున, గానసుధాకర మంగళంపల్లి బాలకృష్ణ మురళీగారు పాట కచ్చేరి చేసినారు. తిమ్మ సర్వశాస్త్రిగారు వాయులీనము, శ్రీ విద్వాన్ హనుమంతరావుగారు మృదంగము వాయించారు పరిషత్తు కార్యదర్శి ఏ యస్ ఆనందానిగారు ఉపన్యసించుతూ, పరిషత్తు ఏవిధంగా పనిచేయుచున్నదీ నివ్వించి హెచ్చుమంది సెంబర్లుగా చేరాలని కోరారు. పరిషత్తు అధ్యక్షులను మునిసిపల్ చైర్మన్ అయిన శ్రీ నరసింహరావుగారు పరిషత్తు ఆశయములను విపులీకరించుతూ, సాహిత్యము, సంగీతము, నాటకము ముఖ్య కళలపై పరిషత్తు పనిచేయుచున్నదనియు, ప్రతినెల ఒక నాటకం ప్రదర్శించుటకు, ఒక గాన సభను జరుపుటకు కావలసిన ధన సహాయము తప్పక లాభదనియు చెప్పి, పరిషత్తువారి అహ్వానము స్వీకరించి బాల మురళీకృష్ణ, సర్వశాస్త్రి, హనుమంతరావుగారలు సభ జరుపుటకు వచ్చినందుకు కృతజ్ఞతాభివందనము లర్పించుచూ, ఈ ముగ్గురికి మూడు వస్త్రాలను బహూకరించి సత్కరించారు. జిల్లాజడ్జిగారు ఉపన్యసించుచూ, పరిషత్తువారు చేయుకృషి ప్రశంసనీయ మనియూ, సంగీతకళను వృద్ధి చేయుటకు ప్రయత్నములు జరుగవలెనని, ఆంధ్రలో పెక్కుమంది ఆ పక్షిజాతగలరనీ అన్నారు.

(స్వ. వి.)

కళ్యాణీ కాంగ్రెస్ కార్యక్రమము

ఈ 23, 24 తేదీలలో బహిరంగ సమావేశాలు

కాంగ్రెస్ నగర్ (కళ్యాణి) జనవరి 18: 59వ కాంగ్రెస్ మహాసభకు ఆహ్వాన సంఘమువారు తయారు చేసిన ఈ క్రింది కార్యక్రమమును ఏ. ఐ. సి. సి. కార్యదర్శి ఆమోదించారు.

జనవరి 19-హాయం 4.50 కి అధ్యక్షుని ఆగమనము జనవరి 20-ఉ. 9-30 నుంచి మధ్యాహ్నం 12-30 వరకు వర్కింగ్ కమిటీ సమావేశము. తిరిగి అపరాహ్నం 3 నుంచి హా॥ 7 వరకు వర్కింగ్ కమిటీ సమావేశము.

జనవరి 21- రాత్రి 8-30 కు కాంగ్రెస్ అధ్యక్షుని చేతకాకి ప్రతిష్ఠాపనోత్సవము.

ఉ॥ 9-30 నుంచి అపరాహ్నం 1-30 కు కార్యవర్గ సమావేశము

యువజనవిధి ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు

విషయ నిర్ణయవిధి అపరాహ్నం 3 నుంచి హా॥ 7 వరకు

యువజనవిధి రాత్రి 8-30 నుంచి 11 గంటలవరకు

జనవరి 22 విషయ నిర్ణయవిధి సమావేశాలు ఉ 9 30 నుంచి మధ్యాహ్నం 12-30 వరకు, తిరిగి అపరాహ్నం 3 నుండి రాత్రి 11 వరకు

ప్రదేశ్ కాంగ్రెసుకమిటీల అధ్యక్షుల కార్యదర్శుల సమావేశం ఉ॥ 9 నుండి మధ్యాహ్నం 11 వరకు.

మహిళావిధి ఉ॥ 9 నుండి మధ్యాహ్నం 11 వరకు

అవసరమైన యితర విషయ నిర్ణయవిధి సమావేశము.

శిశువుల ఉత్సవము మధ్యాహ్నం 11 నుంచి మధ్యాహ్నం 12-30 వరకు కాంగ్రెస్ బహిరంగ సమావేశం అపరాహ్నం 3 నుంచి హాయంత్రం 7 వరకు కాంగ్రెస్ సభ్యులవిధి రాత్రి 9 నుంచి 11 గంటలవరకు పండిత నెహ్రూ పాల్గొని హాంస్కృతిక ఉత్సవాలు రాత్రి 9 గంటలకు జనవరి 24 కాంగ్రెస్ బహిరంగ సమావేశం ఉ॥ 9 నుంచి మధ్యాహ్నం 12-30 వరకు తిరిగి అపరాహ్నం 3 నుండి రాత్రి 8 వరకు.

నవభారతి నిర్మాణంలో యువకులపాత్ర

జనవరి 20 వ కాంగ్రెస్ నగర్ లో కేంద్ర మంత్రి శ్రీ బి. వి. కేస్కర్ అధ్యక్షతను సమావేశమయ్యే యువజన మహాసభ ముఖ్యంగా యువకులు నవభారతి నిర్మాణంలో నిర్వహించాల్సిన పాత్రనుగూర్చి విచారిస్తుంది. సభవారు విచారించేవిషయాలు రెండు తిరిగతులుగా విభజించారు (1) భారత దేశము; ప్రాచీనము - మాతృదేశము (2) ఈనాటి భారతదేశ అవసరాలు; యువకుల బాధ్యత (3) జీవితమునకు యువకుల తయారీ (4) ప్రజాభ్యుదయము యువకులు(5) 1956 సం॥ పు కార్యక్రమము

జనవరి 22 రాత్రి కాంగ్రెసు అధ్యక్షులు యువజన సభలో ఉపన్యసిస్తారు.

సభ యిష్టాగోష్ఠిగా జరుగుతుందని, ఒక్క అధికారతీర్మానం తప్ప బహుశః సభలో మరెట్టి తీర్మానాలు వుండవని యువజన సభా కార్యదర్శి తెలిపారు. ఈ అధికార తీర్మానం సభా కార్యక్రమానికి, యువజనమునకు యివ్వాల్సిన అదేశాలకు సంబంధించి వుంటుంది.

కాంగ్రెస్‌నగర్‌లో బ్యాంకులు

కాంగ్రెసు నగరులోని బ్యాంకులు మూసివేయరాదని ఈ దయం 10 నుండి రేపు మధ్యాహ్నం 12-30 నుండి పని ప్రారంభించి హాయంత్రం 4-30 వరకు పనిచేస్తవి.

కాంగ్రెసువారు, పశ్చిమ బెంగాల ప్రభుత్వము ఏర్పాటుచేసిన ఆరోజు డిపాజిట్లు చేయడానికి వీలుగా బ్యాంకులు పనిచేసే గంటలను 7-30 వరకు పొడిగిస్తారు. కాని ఈ కాలంలో ప్రజలనుండి డిపాజిట్లు తీసుకోరు.

కొత్తగూడెంలో బందిపోటు ముఠా అరెస్టు

12 మంది గనిపనివారితోసహా

కొత్తగూడెం, జనవరి 18: స్థానిక పోలీసులు నిన్న తెల్లవారు ఇక్కడ ఒక బందిపోటు దొంగల ముఠాను అరెస్టు చేశారు ఆ ముఠాలో సింగరేణి కనుల్లో పొగ్గునంపే పనివారు కూడ 12 మంది ఉన్నారు. సుజాతనగరులో అర్ధరాత్రి గడిచిన ఒక బందిపోటు దొంగతనం సందర్భంగా పోలీసుల తూటాలకు కొద్దిరోజులుగా వెతుకుతూ ఉండి పుండి వారు ఆదొంగతనంలో పోయిన దాదాపు 4000 రూ. ల ఆస్తికూడ దొరికిపోయింది పోలీసు అసిస్టెంటు సూపరింటెండెంటు ఎ. కృష్ణస్వామిగారున్నూ, కొత్తగూడెం పర్కిలో ఇన్‌స్పెక్టరు లక్ష్మణరావుగారున్నూ కలిసి తవ్వాడి జరిపారు. (స్వ. వి.)

అడ్వొకేటుపై కోర్టు ధిక్కార నేరం

బేషరతు క్షమాపణపై దివిజకు బెంచివిచారణ

హైదరాబాదు, జనవరి 18: పిటరాజక్ అనే ఒక స్థానిక అడ్వొకేటుపైవచ్చిన కోర్టుధిక్కారంకేసును న్యాయమూర్తులు యం. ఏ అన్సారీ, పి. జనార్దనరెడ్డిగార్లతో కూడిన హైదరాబాదు హైకోర్టు డివిజన్ బెంచివారు ఇవాళ విచారణకు ఎత్తుకొన్నారు. తీవ్రమైన దూషణలు చేస్తూ ఈయన హైదరాబాదు ప్రధాన న్యాయమూర్తి యల్ యస్ మిశ్రాగారికి ఒక లేఖ వ్రాసినట్లున్న, దానిపత్రికల్లో తీసి ప్రధాని పండిట్ నెహ్రూగారు, హోంమంత్రి డాక్టరు కట్జూగారికి కూడా పంపినట్లున్న ఆరోపణ బడింది.

పిటరాజక్ గారు యీ ఉత్తరాలకి బేషరతుగా నున్నూ, మనస్ఫూర్తిగా నున్నూ క్షమాపణ పత్రం వ్రాయలు చేశారు బుద్ధి ఏమీ స్థిమితంలేని పరిస్థితిలో ఏదో సుబ్బాంబల్య ఫలితంగా పదేదు ఉత్తరం వ్రాయబడినట్లు పటరాజక్ గారి తరఫున వాదింపబడింది ఇంతలోని ఆవామీ ఎవరో మామూలు వ్యక్తి అయితే అంతగా అక్షేపణ ఉండేదికాదనీ, కోర్టు పట్లనూ న్యాయమూర్తి పట్లనూ చూపదగిన బాధ్యతలను బాగా ఎరిగినవ్యక్తి కాబట్టి ఇది చాలా పెద్ద తప్పిదమని న్యాయమూర్తులు చెప్పారు.

బయటివారిని దిక్కుమతి చేయడం విషయమై పటరాజక్ గారు తమ లేఖలో ఉల్లేఖించిన సంగతిని సరిగా ప్రస్తావిస్తూ, భారత రాజ్యాంగం అనులకు వచ్చినతర్వాత దేశమంతా ఒక్కటేనని, ఈ విషయం లేఖారచయితకు తెలియవుండదు పోదనీ ఇటువంటి తీవ్రమైన ప్రకటనల పరిణామ మేమై ఉంటుందో కూడ ఆయన తెలిసి వుండకపోదనీ న్యాయమూర్తి అన్నారీ గారు చెప్పారు.

జరిగిపోయిందేదో జరిగి పోయిందనీ, అది తన దౌర్భాగ్యమనీ, అందుకు చాలా విచారిస్తున్నానని, ఇటువంటి పరిస్థితిలో చేయ దగు గా క్షమాపణ ఇచ్చుకోవడంకన్నా తనకు వేరే గత్యంతరం లేదనీ, అపనిచేశానని పటరాజక్ గారి తరఫున విన్నవించుకోబడింది.

క్షమాపణలను అంగీకరించిన నిదర్శనాలకు రుజువులు చూపించాలని న్యాయమూర్తులు కోరారు తదనంతర విచారణ 21 వ తేదీదా వేయబడింది.

స్వ. వి.

విద్యావిషయక విలువ గలచిత్రాలు నిర్మించాలి

ఫిలిం వాణిజ్యమండలి సమ్మానానికి శ్రీ త్రివేదీ సమాధానం

విజయవాడ, జనవరి 17: వినోద ప్రధానమైన చిత్రాలే గాక విద్యావిషయిక విలువలు గల చిత్రాలను కూడా నిర్మించాలని గవర్నరు శ్రీ త్రివేదీ కిటీ హాయంత్రం ఆంధ్ర ఫిలిం వాణిజ్యమండలి వారి సమ్మాన పత్రానికి సమాధాన మిస్తూ అన్నారు

ఫిలిం వాణిజ్యమండలి వారు ఒక సమ్మాన పత్రం సమర్పిస్తూ ఆ చేశ పట్టాల అమలువలన ఫిలిం పరిశ్రమ ఎదుర్కొంటున్న అనేక యిబ్బందులు వివరించారు ఫిలిం పరిశ్రమ వివరాల సంఘంవారి సిఫార్సు ప్రకారం ఒకేళాళను పెలకొల్పాలనికోరారు.

పన్నులవిధింపు చాలావరకు తగ్గించాలనీ, లైసెన్సుకు సంబంధించిన నిబంధనలు సడలించాలనీ కాసమస్థలిలో ఫిలింపరిశ్రమకు ప్రాతినిధ్యమివ్వాలనీ కూడ అర్థిస్తారు.

గవర్నరుగారు సమాధానమిస్తూ, సమాలు చేసేపన్నుఅంతా రాష్ట్రప్రభుత్వానికి సంక్రమించడం లేదనీ, సమాలు చేసే ఫిలిం పరిశ్రమకు ప్రజోపయోగకారియైన యివ్వబడుతున్నదనీ చెప్పారు కనుక ఫిలింపరిశ్రమకు యితర మార్గాలద్వారా రాబట్టుకోవచ్చునన్నారు.

కేవలం తెలుగు చిత్రాలపై కేంద్రీకరించడంకంటే, ఆంధ్రచిత్రి నిర్మాతలు, ఎక్కువ ప్రేక్షకులు చూసే హిందీ చిత్రాలు నిర్మించాలని సూచించారు

అయితే అనేక పట్టాలవల్ల ఫిలిం పరిశ్రమకు యిబ్బందులు కలుగుతున్నవన్న సంగతిని అంగీకరిస్తూ గవర్నరుగారు, తగు విధానాలు సూచించవలసినదిగా కోరారు చిత్రనిర్మాతలు జడిసిపోవడల, ప్రజలపడల తమ బాధ్యతలు తెలుసుకొని విషాద ప్రధానమైనవేగాక విద్యావిషయక విలువలు గలిగిన చిత్రాలుకూడ నిర్మించాలని పుల్బోధించారు. (పి టి వి)

భీముని పట్నంలో సారా అమ్మకం: 3 గురి అరెస్టు

భీమునిపట్నం, జనవరి 17: విశాఖపట్నం జిల్లా ప్రొహిబిషన్ సిబ్బంది, భీమునిపట్నం పోలీసువారుకలసి, యీ 12 వ తేదీ రాత్రి, యిక్కడ సారా అమ్మకం జరుగుతున్న ఒక ప్రదేశంపై దాడిచేసి, 14 గ్యాలన్ల 7 డ్రాములు సారా స్వాధీన పరచుకొన్నారు ముగ్గురిని అరెస్టుచేశారు. ఇంకా ఇద్దరు పరారీయైనారట. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

తూర్పు కృష్ణాలో ప్రొహిబిషన్ దాడులు

అనేకమంది అరెస్టు

బందరు, జనవరి 17: ఈ వారములో తూర్పుకృష్ణా జిల్లాలోని గ్రామాలపై ప్రొహిబిషన్ శాఖ తీవ్రదాడులు చేశారు. 8 వ తేదీన బందరు నెం 1 వ స్టేషను సబ్ ఇన్‌స్పెక్టరు హెచ్. జగన్నాథశాస్త్రిగారు బందరు నిజాంపేటలో నుట్ట శాంతారయ్యభద్ద 2 గాలనుల సారా పట్టుకొని వెంటనే సబ్ మేజస్ట్రేటుగారి కోర్టులో దాఖలు చేసుగా ముద్దాయికి 3 మాసములు కఠినశిక్ష విధించారు. నుంగిడి పూడిపద్దయున్న కొత్తిపూడి నుండి 1½ గాలనుల సారా తేగల బుట్టలో పెట్టుకొని వస్తున్న ఒకవిని అరెస్టుచేసి సారా స్వాధీనము చేసుకున్నారు. 10 తేదీన ఆఫీసైంటు ప్రొహిబిషన్ ఆఫీసరు పి. వి. సుబ్బారెడ్డిగారు, జగన్నాథశాస్త్రిగారు వారి సిబ్బంది సహాయముతో బందరుతోట దాడిచేసి 2 గాలనుల 12 డ్రాములసారా, 10 గాలనులసారా కాయిటకుపయోగించే బెల్లపుఊటను పట్టుకొని ఇద్దరుస్త్రీలను అరెస్టుచేశారు. 13 వ తేదీన డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరు పి. వి. కృష్ణారావుగారు రిజర్వు పోలీసు దళముతో కైకలూరు తాలూకా మండవల్లి గ్రామంలో దాడిచేసి సారా కాస్తుండినారు సురను, త్రాగియున్న వారిని 3 సురను అరెసు చేశారు. అదే రోజున జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసరు ఆర్. సుబ్బారావు నాయుడుగారు బందరు డిప్యూటి ప్రొహిబిషన్ ఆఫీసరువారి హంగుతో వేములవాడ, అయ్యంకి, పామర్రు, గూడూరు గ్రామములపై దాడిచేసి త్రాగినందుకు 11 మందిని, సారా నిల్వయుంచుకున్నందుకు ఇద్దరిని అరెసు చేశారు. 14 వ తేదీన జిల్లా పెట కాపురస్తుడు ఒకనిపద్ద 6 డ్రాముల సారా యున్నందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ హెచ్. జగన్నాథశాస్త్రిగారు అతనిని అరెస్టుచేసి సారాను స్వాధీనము చేసుకొన్నారు.

బందరు డిప్యూటీ ప్రొహిబిషన్ ఆఫీసరు శ్రీ పి. వి. కృష్ణారావుగారు, అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసరు పి. సుబ్బారెడ్డిగారు వారల సిబ్బందితో మొన్న ఉదయం నూజివీడు తాలూకాలో కల్లటూరు గ్రామంలోని ఈతచెట్ల తోటలో దాడిచేసి 137 చెట్ల మండి పులికలు తీసివేసి దానిని పట్టుకున్నారు.

ఈ పార్టీయే 15 వ తేదీ రాత్రి బందరులోని బలరామునిపేట, ఈడేపల్లి, జాలాయిన పురంలో దాడిచేసి 14 మంది త్రాగియున్న వారిని అరెస్టు చేశారు. (స్వ. వి.)

రిజిస్టర్డు కంట్రాక్టరుల రికార్డు కౌన్సిలర్లు చూడవచ్చు

బందరు, జనవరి 16: మునిసిపల్ కౌన్సిలర్లు, మునిసిపాలిటికి కంట్రాక్టు పనులు చేయుటకు ఏర్పడి రిజిస్టరు చేయించుకున్న కంట్రాక్టర్లసంగతులు తెలిపే రిజిస్టరులు కౌన్సిలరు చూడవచ్చునాయను విషయముపై బందరు మునిసిపల్ కమిషనరుగారు 20-10-53 తేదీన ఆంధ్రప్రభుత్వానికి వ్రాయగా అందుకు సమాధానంగా ప్రభుత్వమువారు 3-12-53 తేదీగల జి. ఓ. పంపారు. ఈ జి ఓ కౌన్సిలర్లు కోరినచోట రిజిస్టర్డు కంట్రాక్టరుల రిజిస్టరులను కమిషనరుగారు చూపవచ్చునియు, ఈ విషయమును తెలుపుతూ గారికి తెలియచేయాలనియు తెలిపినది.

స్థానిక మునిసిపల్ కౌన్సిలరు తుర్లపాటి వెంకటేశ్వరరావుగారు మునిసిపాలిటి రిజిస్టర్డు కంట్రాక్టరుల రికార్డు పరిశీలించుటకు అనుమతి యివ్వమని కోరగా పంపిన లేఖకు కమిషనరుగారు ఆ రికార్డు చూపవ్యమైనదిగా మాచుటకు వీలులేదని శ్రీ పి వేస్తూ ఆ విషయం ప్రభుత్వానికి వ్రాశారనియు, శ్రీ వెంకటేశ్వరరావుగారికూడ వారికి సమాధానముగా పై జి. ఓ. వచ్చినదనియు తెలియచున్నది. (స్వ వి.)

వెనుకబడిన జాతుల పిల్లలకు వసతి గృహాలు

మదరాసు, జనవరి 19: వెనుకబడిన జాతుల పిల్లల ప్రయోజనాలు వసతిగృహాలనిమిత్తం ఇదివరకు మద్రాసు ప్రభుత్వం మంజూరు చేసిన రూ 1 05,000 లకు తోడు మరి రూ 25,000/-లు మంజూరు చేశారు.



మాజ్డా
దీపములు
ఎక్కువ కాలము ప్రకాశవంతముగా
పెలుగును.
ఇండియాలో తయారు చేయబడుతున్నది.
AIX-123A TG

అరవిందే బట్టలలో ప్రఖ్యాతిచెందినపేరు

ఇప్పుడు అందజేస్తున్నారు...

•సాన్‌ఫొరైజ్డ్• బట్టలు మరియు అనేక-రంగులలో అద్దకాలు

అరవిందే బట్టల